తరంగాలు
రిపోర్టర్లు కావలెను
అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.
సంప్రదించండి...
94949 23460

ఎడిటర్ : రత్నం నాగరాజు
RNI . TELTEL / 2022 / 83463
జాతీయ దిన పత్రిక
# తరంగాలు
Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్
బుధవారం
25 సెప్టెంబర్ 2024
సంపుటి : 02
సంచిక : 105
పేజీలు : 12
వెల రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa
Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna



## మూసీ నిర్వాసితులకు డబుల్ ఇళ్లు

- జీవో విడుదల చేసిన ప్రభుత్వం
- నిర్మాణాలకు నష్టపరిహారం చెల్లింపు
- అధికారులతో సీఎం రేవంత్ సమిక్ష



**హైదరాబాద్,** హైదరాబాద్ మూసీ అభివృద్ధి ప్రాజెక్టులో నిర్వాసితులకు 16,002 డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు కేటాయిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. మూసీలో 10,200 మంది నిర్వాసితులు కానున్నట్లు ఇప్పటికే అధికారులు గుర్తించారు. బుధవారం ఇంటింటికి వెళ్లి ఇళ్ల కేటాయింపు -మిగతా 2 లో



## ఔటర్ దాటుతున్న హైడ్రా చర్యలు

- సమీప చెరువుల రక్షణకు ప్రణాళిక
- క్షేత్రస్థాయి పరిశీలనతో ఆక్రమణదారులకు దడ

**హైదరాబాద్,**
హైడ్రా అక్రమ నిర్మాణాల కూల్చివేతలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ ఫైర్ అయ్యారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోదరుడు తిరుపతి రెడ్డి టార్గెట్‌గా చేసుకుని కేటీఆర్ కామెంట్స్ చేశారు. వారికి కోర్టుకు వెళ్లేలాగా పరిస్థితి కల్పించి సామాన్యుల -మిగతా 2 లో

## హైడ్రా కూల్చివేతల్లో సామాన్యులే సమిధలు

- సీఎం సోదరుడికి మాత్రం మినహాయింపులు
- కోర్టు నుంచి స్టే తెచ్చుకునేలా వెసలుబాటు
- ఇంటింటికి వెళ్ళి కండువాలు కప్పి చేర్చుకోలేదా
- ఎమ్మెల్యే గాంధీని మావాడు అంటూ ఇంకా బుకాయింపులా
- పార్టీ సమావేశంలో మండిపడ్డ బీఆర్ఎస్ నేత కేటీఆర్




**హైదరాబాద్,**
హైడ్రా అక్రమ నిర్మాణాల కూల్చివేతలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ ఫైర్ అయ్యారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోదరుడు తిరుపతి రెడ్డి టార్గెట్‌గా చేసుకుని కేటీఆర్ కామెంట్స్ చేశారు. వారికి కోర్టుకు వెళ్లేలాగా పరిస్థితి కల్పించి సామాన్యుల ఇళ్లు మాత్రం కూల్చేస్తున్నారని మండిపడ్డారు. ఎల్‌కేజీ చదివే వేదశ్రీకి తన పుస్తకాలు తీసుకునే సమయం కూడా ఇవ్వలేదు.. 50 ఏళ్ళ కస్తూరి బాయి తన జీవనాధారమైన చెప్పుల దుకాణం కోల్పోయింది.. 72 గంటల క్రితం కొన్న ఇల్లు -మిగతా 2 లో



## ములుగు మున్సిపల్ బిల్లును ఆమోదించండి

●గవర్నర్‌ను కలిసి విన్నపించిన మంత్రి సీతక్క

**హైదరాబాద్,**
ములుగు మున్సిపాలిటీ బిల్లును తక్షణం ఆమోదించాలని తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మను మంత్రి సీతక్క కోరారు. గత ప్రభుత్వ హయాంలోనే దీనిని మున్సిపాలిటీగా చేశారని గుర్తు చేశారు. ఈ మేరకు మంగళవారం రాజ్‌భవన్‌లో గవర్నర్‌తో మంత్రి భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ములుగు గ్రామపంచాయతీని మున్సిపాలిటీగా మారుస్తూ 2022లో అసెంబ్లీ పాస్ చేసిన బిల్లుకు ఆమోద -మిగతా 2 లో



## శ్రీలంక నూతన ప్రధానిగా హరిణి అమరసూర్య

సిరిమావో తరవాత రెండో మహిళా ప్రధాని


**కొలంబో**
శ్రీలంక నూతన ప్రధానిగా హరిణి అమరసూర్య నియమితులయ్యారు. ఈ మేరకు మంగళవారం ఆమె ప్రమాణస్వీకారం చేశారు. సిరిమావో బండారు నాయకే (1994–2000) తర్వాత శ్రీలంకలో ప్రధాని పదవి చేపట్టిన మహిళా నేత హరిణి కావడం విశేషం. నేషనల్ పీపుల్స్ పవర్ కి చెందిన 54 ఏళ్ల హరిణి అమరసూర్యతో ఆ దేశాధ్యక్షుడు అనుర కుమార దిసనాయకే ప్రమాణ -మిగతా 2 లో



## ఫోన్ ట్యాపింగ్ కేసులో స్పెషల్ టీమ్‌తో విచారణ

- ప్రభాకర్ రావు,శ్రవణ్ రావుకు రెడ్ కార్నర్ నోటీసులు
- డిజె సౌండ్లతో నగరంలో తీవ్ర శబ్దకాలుష్యం
- మావోల ప్రభావం అంతంత మాత్రమేనన్న డిజిపి

**హైదరాబాద్,**
ఫోన్ ట్యాపింగ్ కేసులో స్పెషల్ టీమ్‌తో విచారణ చేస్తున్నామని,కోర్టు పరిధిలో ఉన్నందున ఈ విషయంపై తాను కామెంట్ చేయలేనని డీజీపీ జితేందర్ అన్నారు. ట్యాపింగ్ కేసుపై మంగళవారం జితేందర్ మీడియాతో మాట్లాడారు. ట్యాపింగ్ కేసు కోర్టు పరిధిలో ఉన్నందున నేను కామెంట్ చేయలేను. ప్రభాకర్ రావు,శ్రవణ్ రావుకు రెడ్ కార్నర్ నోటీసు ఇవ్వడానికి కొంత సమయం పట్టింది.రెడ్ కార్నర్ నోటీసుల కోసం ఇంటర్ పోల్‌కి లేఖ రాశాం.సీబీఐకి రాగానే రెడ్ కార్నర్ నోటీస్ జారీ అవుతుందని తెలిపారు. -మిగతా 2 లో



## బంగాళాఖాతంలో ఉపరితల ఆవర్తనం

●మూడ్రోజుల పాటు ఈదుగాలుల వర్షాలు

**విశాఖపట్టణం,**
మధ్య బంగాళాఖాతంలో ఉపరితల ఆవర్తన ప్రభావంతో పశ్చిమ మధ్య బంగాళాఖాతం,దక్షిణ ఒడిశా తీరాలకు ఆనుకుని ఉన్న వాయువ్య బంగాళాఖాతంపై అల్పపీడనం ఏర్పడింది. దానికి అనుబంధంగా ఉన్న ఉపరితల ఆవర్తనం -మిగతా 2 లో

## సనాతన ధర్మం పై మాట్లాడితే సహించం



- లడ్డూ అపవిత్రంతో మనసులు గాయపడ్డాయి
- సెక్యులరిజం అంటే వన్‌వే కాదు..టూ వే
- పొన్నవోలు ఒళ్లు దగ్గర పెట్టుకుని మాట్లాడాలి
- ప్రకాశ్ రాజ్ నీతులు చెప్పడం మానండి
- ధర్మారెడ్డి ఎక్కడ గయబ్ ఆయ్యారో తెలీదు
- ధర్మానికి అపసచారం జరిగినప్పుడు హిందువులు గొంతెత్తాలి

విజయవాడ కనకదుర్మమ్మ పాదాల చెంత..పవన్ కళ్యాణ్ ఆవేదన

**విజయవాడ**
సనాతన ధర్మంపై ఇష్టమొచ్చినట్లు మాట్లాడితే ఊరుకునేది లేదని జనసేనాని, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఘాటుగా హెచ్చరించారు.తప్పు జరిగిందంటే ప్రాయశ్చిత్తం చేసుకోండి.. లేకుంటే మౌనంగా ఉండాలంటూ వైసీపీ నాయకులకు చురకలంటించారు. -మిగతా 2 లో

# మూసీ నిర్వాసితులకు డబుల్ ఇళ్లు

(మొదటి తరువాయి)

వివరాలను నిర్వాసితులకు తెలియజేయనున్నారు. మరోవైపు రివర్ బెడ్ ఆక్రమణలో ఉన్న 1,600 ఇళ్లను అధికారులు తొలగించనున్నారు. మూసీ బఫర్ జోన్‌లో నివసించే వ్యక్తులు, నిర్మాణాలకు పరిహారం చెల్లించనున్నారు. ఈ క్రమంలో చెరువులు, నాలాల ఆక్రమణల తొలగింపుపై సీఎం రేవంత్‌రెడ్డి అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్, మెట్రో రైలుపై సీఎం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సిఎం మాట్లాడుతూ.. ఆక్రమిత చెరువులు, నాలాలతోపాటు మూసీ పరివాహక ప్రాంతాల్లో నివసించే పేదల వివరాలు సేకరించాలని, వారికి డబుల్ బెడ్‌రూమ్ ఇల్లు లేదా ప్రత్యామ్నాయం చూపించాలని ఆదేశించారు. ఔటర్ రింగ్‌రోడ్డు లోపల ఉన్న చెరువుల పరిరక్షణకు చర్యలు తీసుకోవాలని, ఆక్రమణలకు గురి కాకుండా పర్యవేక్షించేందుకు చెరువుల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. మూసీ ఒడ్డున కూల్చివేతలకు ప్రభుత్వం యాక్షన్ ప్లాన్ షురూ చేసింది. యాక్షన్ ప్లాన్ పై సమీక్షలో ప్రిన్సిపల్ సెక్రటరీ దాన కిషోర్, హైడ్రా కమిషనర్ రంగనాథ్,



జీహెచ్‌ఎంసీ కమిషనర్ అమ్రాపాలి పలువురు అధికారులు భేటీ అయ్యారు. మూసీపై 13వేల అక్రమ నిర్మాణాలు ఉన్నట్లు ప్రాథమికంగా గుర్తించారు. మూసీ నివాసితులకు డబుల్ బెడ్రూం ఇళ్లు ఇస్తామని ప్రభుత్వం ప్రకటించింది. మూసీని ఆక్రమించి ఉన్న నిర్మాణాల తొలగింపు బాధ్యత హైడ్రాకు అప్పగించింది. ఈ క్రమంలో.. కూల్చివేతల సందర్భంగా నివాసితులు నుంచి వ్యతిరేకత రాకుండా ముందస్తు కార్యాచరణ చేపట్టింది అధికార యంత్రాంగం. ప్రభుత్వం పూర్తి స్థాయి భరోసా కల్పించిన తర్వాత.. హైడ్రా బుల్డోజర్లు రంగంలోకి దిగనున్నాయి. కాగా.. నగరంలో అక్రమ కట్టడాల కూల్చివేతలే లక్ష్యంగా హైడ్రా దూసుకెళ్తోంది. ఇప్పటికే పలుచోట్ల అక్రమ నిర్మాణాలను హైడ్రా కూల్చివేసింది.

# ఔటర్ దాటుతున్న హైడ్రా చర్యలు

(మొదటి తరువాయి)

ఇళ్లు మాత్రం కూల్చేస్తున్నారని మండిపడ్డారు. ఎల్‌కేజీ చదివే వేదశ్రీకి తన పుస్తకాలు తీసుకునే సమయం కూడా ఇవ్వలేదు.. 50 ఏళ్ళ కస్తూరి బాయి తన జీవనాధారమైన చెప్పుల దుకాణం కోల్పోయింది.. 72 గంటల క్రితం కొన్న ఇల్లు నేల మట్టమైంది.. వారం ముందు గృహప్రవేశం చేసుకున్న ఇల్లు, అన్ని కాగితాలు ఉన్నా .. పేక మేడలా కూల్చివేయబడింది.. తిరుపతి రెడ్డి గారు.. క్షణం కూడా సమయం ఇచ్చే ప్రసక్తే లేదన్న హైడ్రా.. మీ విషయంలో నోరు మెదపలేదు.. వాల్టా అనుకుంటా.. ఏకంగా మీకు 30 రోజుల టైం ఇచ్చింది.. కోర్టులో స్టే సంపాదించుకున్నారు.. ప్రస్తుతం జరుగుతున్న కూల్చివేతల రావణకాష్టంలో మట్టి కూడా అంటనిది బహుశా మీకు మాత్రమేనా.. బుల్‌డోజర్ల కింద నలిగిపోతున్న సామాన్యులకు ఆ కిటుకేదో చెప్పండని అంటూ కేటీఆర్ వ్యాఖ్యలు చేశారు. అలాగే రాష్ట్ర శాసనసభా వ్యవహారాల మంత్రి శ్రీధర్ బాబుపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. 10 మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేల ఇంటింటికి వెళ్లి కాళ్లు మొక్కి కండువాలు కప్పిన సన్నాసి వెధవ ఎవడు..? అని శ్రీధర్ బాబును కేటీఆర్ సూటిగా ప్రశ్నించారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన శేరిలింగంపల్లి నియోజకవర్గ బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశంలో కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు. చెరువు నిండితే కప్పలన్నీ వస్తాయని సామెత ఉండేది.. మనం ఇప్పుడు ప్రతిపక్షంలో ఉన్నాం.. అధికారంలో లేం.. మీ ఎమ్మెల్యే జంపు కొట్టిండు. కానీ ఇవాళ 150 మందితో సమావేశం అనుకుంటే.. వెయ్యి మందికిపైగా వచ్చారంటే శేరిలింగంపల్లి పోరాట స్ఫూర్తికి వందనం చేస్తున్నాను అని కేటీఆర్ తెలిపారు. త్వరలోనే శేరిలింగంపల్లి నియోజకవర్గంలో ఉప ఎన్నిక వస్తుంది. బరాబర్ మళ్లీ ప్రజలు బుద్ధి చెబుతారు. అరికెపూడి గాంధీకి పార్టీ ఏం అన్యాయం చేసింది. ఎందుకు పోయావంటే సమాధానం లేదు. మంత్రి శ్రీధర్ బాబు అతి తెలివిగా మాట్లాడుతుండు. ఇద్దరు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కొట్లాడుకొని మమ్మల్ని అంటున్నరని అంటుండు. నేను ఒక్కటే అడుగుతున్నా శ్రీధర్ బాబును.. అతి తెలివి ప్రదర్శిస్తున్న మంత్రి గారూ.. శేరిలింగంపల్లి ఎమ్మెల్యే మావోడు కాదు.. మీ వోడు అంటున్నవ్.. కొద్దిసేపు నీవు అంటున్నది నిజమే అనుకుందాం.. మరి ఆయనకు కండువా కప్పిన సన్నాసి వెధవ ఎవరు..? బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు పోచారం శ్రీనివాస్ రెడ్డి, కడియం శ్రీహరి, సీనియర్ నేత కే కేశవరావు ఇంటికి వెళ్లి కాళ్లు మొక్కి కండువాలు కప్పిన దౌర్భాగ్యుడు, సన్నాసి వెధవ ఎవడు..? చెప్పు శ్రీధర్ బాబు దమ్ముంటే. చెప్పుకునేందుకు కొంత సిగ్గుమానం ఉండాలి అని కేటీఆర్ నిప్పులు చెరిగారు.

# హైడ్రా కూల్చివేతల్లో సామాన్యులే సమిధలు

(మొదటి తరువాయి)

నేల మట్టమైంది.. వారం ముందు గృహప్రవేశం చేసుకున్న ఇల్లు, అన్ని కాగితాలు ఉన్నా .. పేక మేడలా కూల్చివేయబడింది.. తిరుపతి రెడ్డి గారు.. క్షణం కూడా సమయం ఇచ్చే ప్రసక్తే లేదన్న హైడ్రా.. మీ విషయంలో నోరు మెదపలేదు.. వాల్టా అనుకుంటా.. ఏకంగా మీకు 30 రోజుల టైం ఇచ్చింది.. కోర్టులో స్టే సంపాదించుకున్నారు.. ప్రస్తుతం జరుగుతున్న కూల్చివేతల రావణకాష్టంలో మట్టి కూడా అంటనిది బహుశా మీకు మాత్రమేనా.. బుల్‌డోజర్ల కింద నలిగిపోతున్న సామాన్యులకు ఆ కిటుకేదో చెప్పండని అంటూ కేటీఆర్ వ్యాఖ్యలు చేశారు. అలాగే రాష్ట్ర శాసనసభా వ్యవహారాల మంత్రి శ్రీధర్ బాబుపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. 10 మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేల ఇంటింటికి వెళ్లి కాళ్లు మొక్కి కండువాలు కప్పిన సన్నాసి వెధవ ఎవడు..? అని శ్రీధర్ బాబును కేటీఆర్ సూటిగా ప్రశ్నించారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన శేరిలింగంపల్లి నియోజకవర్గ బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశంలో కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు. చెరువు నిండితే కప్పలన్నీ వస్తాయని సామెత ఉండేది.. మనం ఇప్పుడు ప్రతిపక్షంలో ఉన్నాం.. అధికారంలో లేం.. మీ ఎమ్మెల్యే జంపు కొట్టిండు. కానీ ఇవాళ 150 మందితో సమావేశం అనుకుంటే.. వెయ్యి మందికిపైగా వచ్చారంటే శేరిలింగంపల్లి పోరాట స్ఫూర్తికి వందనం చేస్తున్నాను అని కేటీఆర్ తెలిపారు. త్వరలోనే శేరిలింగంపల్లి నియోజకవర్గంలో ఉప ఎన్నిక వస్తుంది. బరాబర్ మళ్లీ ప్రజలు బుద్ధి చెబుతారు. అరికెపూడి గాంధీకి పార్టీ ఏం అన్యాయం చేసింది. ఎందుకు పోయావంటే సమాధానం లేదు. మంత్రి శ్రీధర్ బాబు అతి తెలివిగా మాట్లాడుతుండు. ఇద్దరు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కొట్లాడుకొని మమ్మల్ని అంటున్నరని అంటుండు. నేను ఒక్కటే అడుగుతున్నా శ్రీధర్ బాబును.. అతి తెలివి ప్రదర్శిస్తున్న మంత్రి గారూ.. శేరిలింగంపల్లి ఎమ్మెల్యే మావోడు కాదు.. మీ వోడు అంటున్నవ్.. కొద్దిసేపు నీవు అంటున్నది నిజమే అనుకుందాం.. మరి ఆయనకు కండువా కప్పిన సన్నాసి వెధవ ఎవరు..? బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు పోచారం శ్రీనివాస్ రెడ్డి, కడియం శ్రీహరి, సీనియర్ నేత కే కేశవరావు ఇంటికి వెళ్లి కాళ్లు మొక్కి కండువాలు కప్పిన దౌర్భాగ్యుడు, సన్నాసి వెధవ ఎవడు..? చెప్పు శ్రీధర్ బాబు దమ్ముంటే. చెప్పుకునేందుకు కొంత సిగ్గుమానం ఉండాలి అని కేటీఆర్ నిప్పులు చెరిగారు.

# సనాతన ధర్మపై మాట్లాడితే సహించం

(మొదటి తరువాయి)

సనాతన ధర్మంపై పోరాటం చేయగలిగితే నన్నెవరూ ఆపలేరన్నారు. ఈ నేల అన్ని మతాలను గౌరవిస్తుందని, ధర్మానికి విఘాతం కలిగినప్పుడు అందరూ మాట్లాడాలని చెప్పారు. తప్పు చేసిన వాళ్ల నాశనం మొదలైందని చెప్పారు. తిరుమల లడ్డూలో కల్తీ నేపథ్యంలో ప్రాయశ్చిత్త దీక్ష చేపట్టిన పవన్ కల్యాణ్.. విజయవాడ కనకదుర్గ ఆలయంలో శుద్ధి కార్యక్రమాలు చేపట్టారు. ఇంద్రకీలాద్రి దుర్గమ్మ సన్నిధిలో మెట్లను శుభ్రం చేశారు. ఆ తర్వాత మెట్లకు పసుపు రాసి కుంకుమ బొట్లు పెట్టారు. వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య మెట్ల పూజ చేశారు. అనంతరం కనకదుర్గమ్మను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ.. ఈ దేశంలోని సగటు హిందువుకు వేరే మతం, వ్యక్తి మీద ద్వేషం ఉండదు. సనాతన ధర్మం పాటించే వ్యక్తులు ఇతర మతాలను గౌరవిస్తారు. వైసీపీ పాలనలో ఆలయాల్లో తప్పు జరిగిందని చెబితే అపహాస్యం చేసేవారు. హైందవ ధర్మాన్ని కాపాడతామని సుబ్బారెడ్డి, కరుణాకర్‌రెడ్డి బాధ్యత తీసుకు న్నారు. అపవిత్రం జరిగిందంటే బాధ్యత ఉన్న వ్యక్తులు సమాధానం చెప్పాలి. నాపై విమర్శలు కాదు.. అపవిత్రం జరిగిందని తెలిసినప్పుడు మీ బాధ్యతేంటి?. లడ్డూ ప్రసాదంలో అపవిత్రం జరిగిందంటే చాలా ఆవేదన కలుగుతోంది. సాటి హిందువులు.. తోటి హిందువులను దూషించడం మంచి పద్ధతి కాదు. బాధ్యత తీసుకున్న వాళ్లనే నేను నిందిస్తున్నా. ఇప్పటికీ వైసీపీ నేతలు బాధ్యత లేకుండా మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సున్నిత అంశాలపై పొన్నవోలు సుధాకర్‌రెడ్డి వ్యాఖ్యలు బాధాకరం. తిరుమల లడ్డూపై ఆయన ఢిల్లీలో మాట్లాడారు. ఇలాంటి పరిస్థితుల్లో మౌనం దాటి పొగరుగా మాట్లాడితే ఊరుకునేది లేదు. విమర్శించే వైసీపీ నాయకులకు చెబుతున్నా.. సనాతన ధర్మం జోలికి రావద్దు. తప్పు జరిగితే ఒప్పుకోండి. లేకపోతే సంబంధం లేదని చెప్పండి. అంతేగాని అడ్డగోలుగా మాట్లాడితే ఊరుకునేది లేదని స్పష్టంగా చెబుతున్నా. పొన్నవోలు కూడా హిందువే.. నోటికొచ్చినట్లు మాట్లాడితే ఊరుకోం. అపవిత్రం జరిగినప్పుడు మాట్లాడితే తప్పా?. అని ప్రశ్నించారు. నటుడు ప్రకాశ్‌రాజ్‌కు కూడా చెబుతున్నా.. మీరంటే మాకు గౌరవం ఉంది. సున్నిత అంశాలపై విషయం తెలుసుకుని మాట్లాడాలి. సెక్యులరిజం అంటే సనాతన ధర్మానికి విఘాతం కలిగినా నోరు మూసుకుని కూర్చోవాలా అని ప్రశ్నించారు. ఇస్లాం, క్రిష్టియన్ మతాల్లో ఇలాగే జరిగితే ఊరుకుంటారా..వారిని నోరుమూయించగలారా అన్నది ఆలోచించాలన్నారు.

## ములుగు మున్సిపల్ బిల్లును ఆమోదించండి

(మొదటి తరువాయి)

ముద్ర వేయాలని గవర్నర్‌కు సీతక్క వినతి పత్రం సమర్పించారు. సాంకేతికపరమైన చిక్కులతో ములుగు మున్సిపాలిటీ బిల్లు ఇంతకాలం పెండింగ్‌లోనే ఉండిపోయిన విషయం తెలిసిందే. గత ప్రభుత్వ తప్పిదాలతో మున్సిపాలిటీకి ములుగు నోచుకోని పరిస్థితి. తెలంగాణ మున్సిపల్ చట్ట సవరణ బిల్లులోనే ములుగు మున్సిపాలిటీ అంశాన్ని గత ప్రభుత్వం చేర్చింది. అదే బిల్లులో జీహెచ్‌ఎంసీ చట్టానికి సవరణలు ప్రతిపాదించింది గత సర్కార్. దీంతో ములుగు మున్సిపాలిటీ బిల్లు గందరగోళంగా మారిపోయింది. సభ్యుల గందరగోళం నడుమ 2022లో బిల్లును అప్పటి ప్రభుత్వం పాస్ చేసింది. అయితే న్యాయపరమైన, సాంకేతికపరమైన అంశాల నేపథ్యంలో బిల్లును గత గవర్నర్ తమిళి సై సౌందర్ రాజన్ రాష్ట్రపతి ఆమోదానికి పంపించారు. దీంతో ములుగు మున్సిపాలిటీ బిల్లు పెండింగ్‌లోనే ఉండిపోయింది. ఈ క్రమంలో బిల్లు వివరాలు గవర్నర్‌కు అందజేసిన మంత్రి సీతక్క.. ములుగుకు మున్సిపాలిటీ హోదా కల్పించే బిల్లుకు ఆమోద ముద్ర వేయాలని విజ్ఞప్తి చేశారు.

## శ్రీలంక నూతన ప్రధానిగా హరిణి అమరసూర్య

(మొదటి తరువాయి)



స్వీకారం చేయించారు. అలాగే, మరో ఇద్దరు నేతలను క్యాబినెట్ మంత్రులుగా నియమించారు. దీంతో శ్రీలంకలో దిసనాయకేతో పాటు మొత్తం నలుగురితో కూడిన క్యాబినెట్ కొలువుదీరింది. ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన హరిణికి న్యాయ, విద్య, కార్మిక, పరిశ్రమలు, శాస్త్ర సాంకేతిక శాఖ, ఆరోగ్యం, పెట్టుబడులు వంటి కీలక శాఖలను కేటాయించారు. అధ్యక్ష ఎన్నికల అనంతరం అధికార మార్పిడిలో భాగంగా దినేష్ గుణవర్ధన తన ప్రధాని పదవికి నిన్న రాజీనామా చేసిన నేపథ్యంలో తాజా పరిణామం చోటుచేసుకుంది.శ్రీలంకలో హక్కుల కార్యకర్తగా, యూనివర్శిటీ అధ్యాపకురాలిగా గుర్తింపు పొందిన హరిణి ఆ దేశ మూడో మహిళా ప్రధానిగా చరిత్ర లిఖించారు. మరోవైపు, ఎన్‌పీపీకి చెందిన ఎంపీలు విజిత హెరాత్, లక్ష్మణ్ నిపుణరచిచి క్యాబినెట్ మంత్రులుగా ప్రమాణస్వీకారం చేశారు. ఇటీవల జరిగిన శ్రీలంక అధ్యక్ష ఎన్నికల్లో దిసనాయకే సంచలన విజయం సాధించి శ్రీలంక నూతన అధ్యక్షుడిగా పగ్గాలు చేపట్టిన విషయం తెలిసిందే. ప్రస్తుత పార్లమెంట్‌ను రెండు రోజుల్లో రద్దు చేస్తామని ఆయన సోమవారం వెల్లడించడంతో శ్రీలంకలో ముందస్తు పార్లమెంటు ఎన్నికలు నవంబర్‌లో జరిగే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

## ఫోన్ ట్యాపింగ్ కేసులో స్పెషల్ టీమ్‌తో విచారణ

(మొదటి తరువాయి)

ఫోన్ ట్యాపింగ్ కేసును స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీమ్ (సిట్) దర్యాప్తు చేస్తోందని తెలిపారు. హైదరాబాద్ సీపీ, వెస్ట్ జోన్ డీసీపీ విచారణ చేస్తున్నారన్నారు. ఈ కేసులో కీలక నిందితులుగా ఉన్న ప్రభాకర్‌రావు, శ్రవణ్‌రావులను విదేశాల నుండి ఇండియా తీసుకొచ్చేందుకు ప్రయత్నిస్తున్నామని తెలిపారు.ప్రభాకర్‌రావు, శ్రవణ్‌రావు రావులకు రెడ్ కార్నర్ నోటీసు ఇష్యూ చేసేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయన్నారు. రెడ్ కార్నర్ నోటీస్ ప్రస్తుతం సీబీఐ వద్ద ప్రాసెసింగ్‌లో ఉందన్నారు. రెడ్ కార్నర్ నోటీస్ అనేది చాలా పెద్ద ప్రొసీజర్ అని, ఇంటర్నేషనల్ ఏజెన్సీలతో కలిసి పనిచేయాల్సి ఉంటుందన్న డీజీపీ.. నిందితులకు రెడ్ కార్నర్ నోటీస్ ఇష్యూ చేసేందుకు ఇంకా కొంత సమయం పడుతోందని తెలిపారు. కాగా, గత బీఆర్ఎస్ హయాంలో ప్రతిపక్ష నేతలు, వ్యాపారస్తులు, బిల్డర్లు, సెలబ్రెటీల ఫోన్ ట్యాపింగ్ జరిగిందన్న ఆరోపణలపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తోన్న విషయం తెలిసిందే. రాష్ట్ర రాజకీయాలను కుదిపేసిన ఈ కేసును సిట్ దర్యాప్తు చేస్తోంది. ఈ కేసులో కీలక నిందితులను ఇప్పటికే పోలీసులు అరెస్ట్ చేశారు.నగరంలో ఇటీవల గణేష్ నిమజ్జనం, మిలాద్ ఉన్ నబి ఉత్సవాలు విజయవంతంగా పూర్తిచేశామని డీజీపీ జితేందర్ తెలిపారు. పోలీస్ సిబ్బందికి కృతజ్ఞతలు, శుభాకాంక్షలు చెప్పారు. నిమజ్జనం కోసం అన్ని శాఖలు సమన్వయంతో కలిసి పనిచేశాయన్నారు

## బంగాళాఖాతంలో ఉపరితల ఆవర్తనం

(మొదటి తరువాయి)

ప్రభావంతో ఏపీలో వచ్చే మూడు రోజులపాటు మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ వెల్లడించింది. తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షం లేదా ఉరుములతో కూడిన జల్లులు చాలా చోట్ల కురిసే అవకాశం ఉంది. భారీ నుండి అతి భారీ వర్షాలు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశముంది. ఉరుములతో కూడిన మెరుపులు, బలమైన ఉపరితల గాలులు గంటకు 30-40 కిలోమీటర్ల వేగముతో వీచే అవకాశముంది. బుధవారం తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షము లేదా ఉరుములతో కూడిన జల్లులు చాలా చోట్ల కురిసే అవకాశం ఉంది. గురువారం తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షం లేదా ఉరుములతో కూడిన జల్లులు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశము ఎక్కువగా ఉంది.

# కామ్రేడ్ చంద్రక్క,ముక్తార్ పాషాల ఆశయాలను కొనసాగిద్దాం

**-ఖిలా వరంగల్ పడమర కోటలో జరిగిన సంస్మరణ సభ**




**తరంగాలు/వరంగల్ జిల్లా ప్రతినిధి:** సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ ఆధ్వర్యంలో శ్రీకాకుళ సాయుధ రైతాంగ పోరాట నాయకురాలు కామ్రేడ్ పైలా చంద్రక్క సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ కేంద్ర నాయకులు కామ్రేడ్ ముక్తార్ పాషాల నాలుగవ సంస్మరణ సభ మంగళవారం రోజు వరంగల్ నగరంలోని ఖిలా వరంగల్ పడమరకోట అమరవీరుల స్థూపం వద్ద ఆ పార్టీ నాయకులు కార్యకర్తలు జరుపుకున్నారు.ముందుగా వీరిద్దరిని స్మరిస్తూ రెండు నిమిషాలు మౌనం పాటించి విప్లవ జోహార్లు తెలిపారు.అనంతరం జరిగిన కార్యక్రమానికి న్యూడెమోక్రసీ నాయకులు రాచర్ల బాలరాజు అధ్యక్షత వహించగా పార్టీ జిల్లా నాయకులు గంగుల దయాకర్ మానవ హక్కుల వేదిక జిల్లా నాయకులు బండి కోటేశ్వరరావులు మాట్లాడారు.కామ్రేడ్ పైలా చంద్రక్క ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లోని శ్రీకాకుళం జిల్లాలో జన్మించిందని రైతు కూలి సంఘంలో కార్యకర్తగా చేరి సారా వ్యతిరేక పోరాటంలో, సాగునీరు తాగునీరు కోసం జరిగిన ఉద్యమంలో పాల్గొనడమే కాక భూస్వాముల దోపిడికి భూముల ఆక్రమణకు వ్యతిరేకంగా నిలబడి ప్రజలకు భూములు పంచిందని వారు తెలిపారు.నాటి ప్రభుత్వం నిర్బంధ విధానాలు అనుసరిస్తున్న క్రమంలో పార్టీ సాయుధ దళ సభ్యురాలిగా కమాండర్ గా పనిచేసి సాయుధ రైతాంగ పోరాటంలో పాల్గొన్నదని వారన్నారు.న్యూ డెమోక్రసీ కేంద్ర కమిటీ సభ్యులు అయిన కామ్రేడ్ ముక్తార్ పాషా రాజీలేని రాజకీయ సైదాంతిక పోరాటాలు నిర్వహించారని సింగరేణి కార్మికుల కోసం జరిగిన కార్మిక ఉద్యమాలలో ప్రత్యక్షంగా పాల్గొన్నారు. బయ్యారం ఏరియాలో టైల్స్ కార్మికుల వేతనాల కోసం ఉద్యమాలు నిర్వహించారని వారు గుర్తు చేసుకున్నారు పైన తెలిపిన కామ్రేడ్స్ ఈ దేశ బడా భూస్వామ్య పెట్టుబడుదారి సామ్రాజ్యవాద దోపిడీకి వ్యతిరేకంగా జరుగుతున్న విప్లవ ప్రజా ఉద్యమాలలో తమ వంతు పాత్ర నిర్వహించి అమరులయ్యారని వారు అందించిన ఆశయాలను కొనసాగిస్తామని నాయకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో పార్టీ ప్రజా సంఘాల నాయకులు నలిగంటి విజయపాల్, సాంబయ్య, ఇనుముల కృష్ణ, గద్దల ప్రభాకర్,రాజేందర్,రాజు మైదం పాణి,ఎండి అక్బర్,మన్నే నారాయణ, ఏలియా, పసునూరి రాజు, బండి వెంకటేశ్వర్లు,పాలకుర్తి, సత్యనారాయణ,వేణుమాధవ్ చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

# వెల్ఫేర్ బోర్డును ఇతర సంస్థలకు అప్పగించవద్దు




**తరంగాలు /ప్రతినిధి, కేసముద్రం :** కేసముద్రం మండలం వ్యవసాయ మార్కెట్ సెంటర్ లో ఏఐసిటియు ఆధ్వర్యంలో వెల్ఫేర్ బోర్డును ఇతర సంస్థలకు అప్పజెప్పొద్దని ప్రభుత్వ ఆధీనంలో ఉండాలని ఏ ఐ సి టి యు ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ఏఐసిటియు జిల్లా అధ్యక్షులు కంచ వెంకన్న మాట్లాడుతూ 2009 సంవత్సరంలో భవన నిర్మాణ కార్మికుల ప్రయోజనం నిమిత్తం ఇట్టి బోర్డును ఏర్పాటు చేయడం జరిగిందని, కానీ ఇప్పటి రాష్ట్ర పాలకవర్గం దీనిని ఇతర సంస్థలకు అప్పగించాలని ప్రయత్నం చేస్తుందని ఇట్టి ఆలోచనలు ఉపసంహరించుకోవాలని కోరారు.ఖాళీగా ఉండబడిన పోస్టులను ప్రభుత్వం భర్తీ చేయాలని ఆయన అన్నారు.ప్రభుత్వ ఆలోచన ఉపసంహరించుకునేంతవరకు పోరాటాలు కొనసాగిస్తామని గ్రామ గ్రామాలలో ఉద్యమాలు చేపడతామని ఆయన తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ధారావత్ రమేష్,ఎలక్ట్రికల్ గోపన్న,రవి,శంకర్ నాయక్,ఉపేందర్ శీనన్న ,ఏ రవి,పి.వెంకటయ్య,సాంబయ్య, సిహెచ్ రవీంద్ర బాబు తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సాధికారతే ప్రభుత్వ లక్ష్య

**-గండి శ్రీనివాస్**




**తరంగాలు/ ప్రతినిధి, కేసముద్రం** రాష్ట్రంలో మహిళా సాధికారతే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందని కల్వల గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గండి శ్రీనివాస్ అన్నారు.మంగళవారం కల్వల గ్రామ పంచాయతీ ఆవరణలో మహాలక్ష్మి పథకం లబ్ధిదారులకు గ్యాస్ సబ్సిడీ బాండ్ పేపర్స్ ను అందజేశారు.ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం తెలంగాణ ప్రభుత్వం అభయ హస్తం కార్యక్రమం ద్వారా కేవలం రూ.500 లకే ఎల్పిజి సిలిండర్ ను అందించాలనే లక్ష్యంతో మహాలక్ష్మి పథకం అమలు చేస్తోందని తెలిపారు.దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న వారిపై ఆర్థిక భారాన్ని తగ్గించడం,కాలుష్య రహిత వంట మాధ్యమాన్ని అందించడం జరుగుతుందన్నారు.గ్యాస్ సిలిండర్ తీసుకున్న తర్వాత సబ్సిడీ డబ్బులు లబ్ధిదారుల బ్యాంకు ఎకౌంట్లో జమ చేస్తారని,నాలుగు రోజులలో జమ చేయని పక్షంలో 1967 లేదా 180042500333 నెంబర్లలో సంప్రదించాలన్నారు.ఈ కార్యక్రమంలో కల్వల గ్రామ పంచాయతీ సెక్రెటరీ అరుణ్ జ్యోతి,కాంగ్రెస్ గ్రామ పార్టీ నాయకులు గండి శ్రీనివాస్,మాజీ ఎంపిటిసి గంట అశోక్ రెడ్డి,బాలకృష్ణారెడ్డి,కొమ్మాల చంద్రారెడ్డి,కొమ్మాల జయిందర్ రెడ్డి, బొగ్గుల చంద్రశేఖర్,ఓరుగంటి జయమ్మ,చీకటి సంధ్య,గనె లచ్చమ్మ,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# రాయినిపాలెంలో పాఠశాలకు దాతల సాయం

**-విద్యార్థులకు బెల్టులు, టైలు పంపిణీ**





**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి** మిర్యాలగూడ మండలంలోని రాయినిపాలెం ప్రాథమికోన్నత పాఠశాలలో మంగళవారం విద్యార్థుల కోసం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించబడింది. ఈ సందర్భంగా దాత కాకునూరి విజయకుమార్ 100 మంది విద్యార్థి, విద్యార్థినులకు రూ. 8,000 విలువైన టైలు, బెల్టులను అందించారు. అలాగే, ధూపాటి వెంకటేశ్వర్లు రూ. 4,500 విలువైన మైక్ సెట్ ను పాఠశాల అభివృద్ధి కోసం దానం చేశారు. పోలేపల్లి వెంకట్ రెడ్డి రూ. 4,500 విలువైన కిటికీలకు మెష్ ను అందించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మండల విద్యాధికారి ఎం. బాలాజీ నాయక్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీధర్ రెడ్డి, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు రాఘవేంద్ర ప్రసాద్ పాల్గొన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాల అధ్యక్షురాలు మంద రజిత, మాజి సర్పంచ్ పొలగాని శ్రీనివాస్, ఉపాధ్యాయులు నాగార్జున రెడ్డి, సీతారాం, వెంకటయ్య, విజయభాస్కర్, రాధ మరియు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా సదస్సు అధ్యక్షుడు శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ, ఈ దాతల సాయంతో పాఠశాలలోని విద్యార్థులకు మరింత ప్రోత్సాహం లభిస్తుందన్నారు.

# వర్గీకరణ పై వేసిన ఉత్తమ్ కుమార్ రెడ్డి కమిటీ ని రద్దు చేయాలి

**-అక్టోబర్ 12 న మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఇల్లు ముట్టడిస్తాం**
**-జనగామ జిల్లా అధ్యక్షులు గా బొగం రాజేందర్ నియామకం**
**-మాలమహానాడు జాతీయ అధ్యక్షులు డా"పసుల రాంమూర్తి**



**తరంగాలు/వరంగల్ జిల్లా ప్రతినిధి:** మాలమహానాడు ముఖ్య నాయకుల సమావేశం జాతీయ ప్రధాన కార్యదర్శి పసుల యాదగిరి అధ్యక్షతనజనగామ జిల్లా చిల్పూర్ మండల కేంద్రంలో జరిగింది.ఈ సమావేశంనకు ముఖ్య అతిథిగా జాతీయ అధ్యక్షులు డా"పసుల రాంమూర్తి హాజరు అయి ప్రసంగించారు.ఎస్సి వర్గీకరణ పై ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి కమిటీ వేయడాన్ని తప్పు పట్టారు.ఉత్తమ్ కుమార్ రెడ్డి కమిటీ ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు.లేని పక్షం లో అక్టోబర్ 12 నాడు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఇల్లు ముట్టడిస్తామని అన్నారు. బహుజనులకు కాంగ్రెస్ పార్టీ న్యాయం చేయాలనుకుంటే 15 శాతం రిజర్వేషన్ ను 30 శాతం పెంచాలి అన్నారు. మాల ప్రజాప్రతినిధులు ఎంపి లు ఎమ్మెల్యేలు అన్ని రాజకీయ పార్టీలు విడాలని డిమాండ్ చేశారు.జనగామ జిల్లా అధ్యక్షులుగా బొగం రాజేందర్ జిల్లా ఉపాధ్యక్షులు గా తమ్మలి రాజు చిల్పూరు మండల అధ్యక్షులు గా ఎడ్ల నర్సయ్య లను ఏకగ్రీవంగా ఎన్నిక చేసి నియామక పత్రాలు అంద చేశారు.ఈ కార్యక్రమం లో జాతీయ ప్రధాన కార్యదర్శి పసుల యాదగిరి సీనియర్ నాయకులు ఉసిల్ల కుమార్ పసుల రమేష్ వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు మన్నె కరుణాకర్ జిల్లా కార్యదర్శి కారు శ్రీపాల్,పీక సదయ్య,ఎడ్ల రాజు,ఎడ్ల కుమారస్వామి, పసుల సాయిబాబ,ఎడ్ల కిలోరా,ఎడ్ల రాజమ్మ,ఎడ్ల రాంబాయి,తమ్మాలి స్వాతి, ఎడ్ల రజిత,ఎడ్ల వీర లక్ష్మి,బాధ కనుకమ్మ,ఎడ్ల సత్తమ్మ,కొంగరి రాజమ్మ తదితరులు పాల్గొన్నారు.

# తిరుపతి లడ్డు కు ప్రపంచంలోనే ఒక చరిత్ర ఉంది

**-సంస్థ అధ్యక్షులు రామకోటి రామరాజు**



**గజ్వేల్ తరంగాలు** తిరుపతి లడ్డుకు ఉన్న ప్రాముఖ్యత ప్రపంచంలో దేనికి లేదంటే అతిశయోక్తి కాదు అని శ్రీరామకోటి భక్త సమాజం వ్యవస్థాపక, అధ్యక్షులు భక్తిరత్న, కళారత్న, సేవారత్న అవార్డు గ్రహీత రామకోటి రామరాజు అన్నారు. ఈ సందర్భంగా మంగళవారం నాడు పత్రికా ముఖంగా మాట్లాడుతూ భక్తులు భక్తిశ్రద్ధలతో మహా ఇష్టంగా స్వీకరించే ప్రసాదాల్లో తిరుపతి లడ్డూదే తొలిస్థానం అన్నారు. కోట్లాది భక్తులు ఎంతో పవిత్రంగా భావించే తిరుపతి లడ్డును నలుగురికి పంచి తాము స్వీకరించే భక్తుల నమ్మకాన్ని నేడు కొల్లగొట్టారన్నారు. కలియుగ ప్రత్యక్ష దైవం తగిన శిక్ష విధిస్థాడన్నాడు. హిందూ సనాతన ధర్మం ఎంతో గొప్పదన్నారు.నేడు హిందూ సమాజం వైపు ప్రపంచ దేశాలు చూస్తున్నాయన్నారు.

# ఆర్ బి ఎస్ కె ఆధ్వర్యంలో విద్యార్థినిలకు కంటి పరీక్షలు



**తరంగాలు/ ప్రతినిధి, కేసముద్రం:** కేసముద్రం తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ గురుకుల బాలికల పాఠశాలలో మంగళవారం నాడు కంటి చూపు పరీక్షలు నిర్వహించడం జరిగింది. ప్రిన్సిపల్ కె.సుజాత సమక్షంలో మెడికల్ ఆఫీసర్ కే.శివరాం ఆప్తమెట్రిక్ ఆఫీసర్ ఏ.రాజ్ కుమార్ సుమారు 500 మంది బాలికలకు పరీక్షలు జరిపారు.5వ తరగతి నుండి పదో తరగతి వరకు విద్యార్థులకు పరీక్షలు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం సుమలత,ప్రేమలత, కృష్ణవేణి, ఫార్మసిస్టులు సునీల్ ఆశ నాగమణి తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమం




**తరంగాలు, ఆలేరు ఆర్సీ:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం ఖప్రాయపల్లి గ్రామంలో ఇంటింటి సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సేవా మహా యజ్ఞం జిల్లా కన్వీనర్ తుమ్మల మురళీధర్ రెడ్డి,బిజెపి మండల పార్టీ అధ్యక్షులు గజరాజు కాశీనాథ్, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి దయ్యాల కుమారస్వామి, మండల ఉపాధ్యక్షులు నాగ సత్తిరెడ్డి, బండ సోమయ్య, భూతు అధ్యక్షులు గాదానికి కృష్ణమూర్తి, వినోద్, పట్టూరు సోమయ్య, పక్కిరయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రశస్తా అప్ పై ఒక రోజు శిక్షణ





**తరంగాలు, ఆలేరు ఆర్సీ:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలంలో పని చేయుచున్న ఉపాధ్యాయులకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలో ఒకరోజు శిక్షణ కార్యక్రమంను ఏర్పాటు చేయడం జరిగినది.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులను ఉద్దేశించి మండల నోడల్ అధికారి (ఎంఎన్ఓ) కే.మహాదేవరెడ్డి మాట్లాడుతూ పాఠశాలల్లో చదువుతున్న పిల్లల వివరములను "ప్రశస్తా ఆప్" ద్వారా విద్యార్థుల వివరములను నమోదుచేయాలని ఉపాధ్యాయులను కోరారు.ఈ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్లు సిహెచ్ చిత్తరంజన్,ఐఆర్ఇపి సిహెచ్ బాలరాజు మరియు అన్నిపాఠశాలలను నుండి ఉపాధ్యాయులు ఒక్క రోజు శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం





**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి**

మిర్యాలగూడ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత కుర్ర కృష్ణకాంత్ నాయక్, నియోజకవర్గ ఉత్తమ ఉపాధ్యాయులు అయిన పాఠశాల ప్రధానో పాధ్యాయులు ధర్మానాయక్, జీవశాస్త్ర ఉపాధ్యాయినులు అనిత జ్యోతి, అశ్విని గారలను సన్మానించే ఆత్మీయ అభినందన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ రేపాల శ్రీనివాస, 17వ వార్డు కౌన్సిలర్ రవి నాయక్, మిర్యాలగూడ కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్ రెడ్డి హాజరై ప్రసంగించారు.అతిథులు మాట్లాడుతూ, ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనదని, విద్యారంగంలో ఉపాధ్యాయులు అందించే సేవ అనితరసాధ్యమని అభిప్రాయపడ్డారు. వారు తమ వృత్తి నైపుణ్యంతో విద్యార్థులకు కల్పిస్తున్న జ్ఞానానికి, సామాజిక సేవలందించినందుకు రాష్ట్రస్థాయిలో మరియు నియోజకవర్గస్థాయిలో ఈ గుర్తింపు లభించిందని తెలిపారు. ఈ అవార్డులతో వారి బాధ్యతలు మరింత పెరిగాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఉపేందర్, ముంతాజ్, తావుర్య, సంతోష్, ధనలక్ష్మి, స్పందన, కరుణాకర్, వెంకట్రాంరెడ్డి, బేబీ రాణి, కాంతయ్య, పద్మావతి, అప్పమాంబ, వినోద, రేణుక, సుప్రజ, సీమా, నస్రిన్, పేరయ్యతో పాటు పలువురు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## సేవ్ దామగుండం నిరసన



**తరంగాలు, ఆలేరు ఆర్సీ:**

వికారాబాద్ జిల్లాలోని ప్రసిద్ధ అనంతగిరి కొండ చుట్టూ ఉన్న దామగుండం రక్షిత అడవులలో నౌకాదళ రాడార్ కేంద్రానికి వ్యతిరేకంగా మోటకొండూరు మండల కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తా దగ్గర యువకులు, ఉద్యమకారులు, పకృతి ప్రేమికులు నిరసన వ్యక్తం చేశారు. ఈ ప్రాజెక్టు నిర్మాణం వల్ల అడవిలో జీవిస్తున్న స్థానికులకు, జీవరాసులకు, నగరవాసులకు ముప్పు పొంచి ఉందని,మూసి నది ప్రశ్నార్థకంగా మారే ప్రమాదం ఉందని,ఈ భూములు రాష్ట్ర ప్రభుత్వానికి,అటవీ శాఖకు సంబంధించిన భూములు కావని,ఇవి రామలింగేశ్వర ఆలయానికి సంభందిచిన భూములని వీటిని కాపాడి హైద్రాబాద్ నగరంకు వాతావరణ కాలుష్యం లేకుండా చూడాలని రచయిత పి చిన్నయ్య అన్నారు. టవర్లు భారీ ఎత్తున నిర్మించడం వల్ల రేడియేషన్ ప్రభావంతో స్థానికులకు శ్వాసకోశ వ్యాధులు, చర్మవ్యాధులు వచ్చే అవకాశాలు ఉన్నాయని ఆర్ఎంపీ డాక్టర్ రామస్వామి తెలిపారు. 12 లక్షల వృక్షాలను నరకడంతో భవిష్యత్ తరాలకు ఆక్సిజన్ సిలిండర్లు కొనిచ్చే పరిస్థితి వస్తుందని యూత్ కాంగ్రెస్ నాయకులు శేఖర్ రెడ్డి అన్నారు.ప్రాజెక్టు నిర్మాణానికి అనుమతించిన రాష్ట్ర ప్రభుత్వం వెంటనే వెనక్కి తీసుకోవాలని ముఖ్యమంత్రి స్పందించాలని లేకుంటే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమం చేపడతామని బీఆర్ఎస్ నాయకులు కర్రె ప్రవీణ్ (జై) అన్నారు. ఈ కార్యక్రమంలో భాస్కర్,మొగులయ్య, గోగికర్ సంపత్, ప్రవీణ్,నితిన్, మహేష్, ప్రదీప్, మహేందర్, మనోజ్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీడీవో కు మెమోరండం అందజేసిన ఉద్యమకారుల ఫోరమ్




**తరంగాలు ప్రతినిధి/ భువనగిరి నియోజకవర్గం**

తెలంగాణఉద్యమంలో వీరోచిత పోరాటం చేసి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన ఉద్యమకారులను గుర్తించడానికి ప్రభుత్వం వెంటనే కమిటీ వేయాలని కోరుతూ తెలంగాణ ఉద్యమకారుల పోరం ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షులు సంగిశెట్టి కిష్టాఫర్ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో మండల అభివృద్ధి అధికారి జితేందర్ రెడ్డి కి వినతి పత్రం అందజేశారు.జార?ండ్ ప్రభుత్వం ఉద్యమకారులను గుర్తించిన విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారులను గుర్తించి సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని, అదేవిధంగా ప్రభుత్వ ఎన్నికల సమయంలో మేనిఫెస్టోలో పెట్టిన హామీలను అమలు చేసి ఉద్యమకారులను ఆదుకోవాలని వినతి పత్రంలో కోరారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా ప్రధాన కార్యదర్శి జోగు అంజయ్య,యాదాద్రి భువనగిరి జిల్లా మహిళా అధ్యక్షురాలు గంధమల్ల మల్లమ్మ, సీనియర్ నాయకులు శీలం స్వామి, గంధమల్ల బాలయ్య, కదిరేనీ స్వామి,పబ్బు లక్ష్మయ్య,కీర్తి కలమ్మ తదితరులు పాల్గొన్నారు.

# డీలర్లు సక్రమంగా రికార్డులు నిర్వహించాలి





**తరంగాలు /ప్రతినిధి, కేసముద్రం:**

కేసముద్రం మండలం రైతు వేదిక లో కేసముద్రం మరియు ఇనుగుర్తి మండల ఎరువులు, పురుగుమందులు, విత్తన డీలర్లకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మహబూబాబాద్ డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు అజ్మీర శ్రీనివాస రావు, హాజరై వారికి పలు సలహాలు సూచనలు ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఎరువుల డీలరు పి ఓ ఎస్ మిషను, స్టాక్ రిజిస్టర్ బ్యాలెన్స్,గోదాం బ్యాలెన్స్ సమానంగా ఉండేటట్లుగా వ్యాపారం చేసుకోవాలని, అదేవిధంగా ఎరువులకు సంబంధించినటువంటి అన్ని కంపెనీల ఓ ఫామ్ లు,లైసెన్స్ లో పొందుపరచుకోవాలని, ప్రతి ప్రోడక్ట్ కు సంబంధించి,ఇన్వైస్లు బిల్లులు,మెయింటైన్ చేయాలని కోరారు.అలా చేయని డీలర్ల పై ఎరువుల నియంత్రణ చట్టం 1985 ప్రకారం చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా హెచ్చరించారు. అదేవిధంగా పురుగు మందులు, విత్తనాలకు సంబంధించి ప్రతి కంపెనీ పీసీ నీ ( ప్రిన్సిపుల్ సర్టిఫికెట్ ) పురుగుమందుల లైసెన్స్ లో పొందుపరచుకోవాలని అన్ని రకాల కంపెనీకి సంబంధించినటువంటి, ఇన్వైసెస్ బిల్ బుక్కులు మెయింటైన్ చేయాలని సూచించారు.ప్రతి రైతుకు విధిగా బిల్లులు ఇవ్వాలని,స్టాక్ బోర్డులు మెయింటైన్ చేయాలని కోరారు.అలా చేయని యెడల సంబంధిత డీలర్ పై చట్టపరియాలమైన,శాఖపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.కొత్తగా ఎరువుల గోదాములు తీసుకున్నట్లయితే,వాటిని లైసెన్స్ యందు పొందుపరచుకోవాలని పలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో కేసముద్రం మండల వ్యవసాధికారి బి.వెంకన్న,వ్యవసాయ విస్తరణ అధికారి డి.రాజేందర్ మరియు కేసముద్రం మరియు ఇనుగుర్తి మండలాల ఎరువులు మరియు పురుగుమందుల డీలర్లు పాల్గొన్నారు.

## తెలంగాణలో నెంబర్ వన్ మున్సిపాలిటీ గా తీర్చిదిద్దుదాం

**-బత్తుల లక్ష్మారెడ్డి**





**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి**

మిర్యాలగూడ మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ సిబ్బందితో జరిగిన ప్రత్యేక సమావేశంలో మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి (బి ఎల్ ఆర్), మరియు మున్సిపల్ కమిషనర్ మహ్మద్ యూసఫ్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ, "మిర్యాలగూడ మున్సిపాలిటీనీ తెలంగాణ రాష్ట్రంలో నెంబర్ వన్‌గా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరి సహకారం అవసరం" అని తెలిపారు. మున్సిపల్ సిబ్బంది విభాగాల వారీగా తమ సమస్యలను తెలియజేయాలని, వాటి పరిష్కారం కోసం సబ్ కలెక్టర్ ఈ సమావేశానికి హాజరయ్యారని వివరించారు. గతంలో జరిగిన తప్పిదాలు పునరావృతం కాకుండా పకడ్బందీగా చర్యలు తీసుకోవడానికి సిద్ధమవుతున్నామని చెప్పారు.సిబ్బంది ప్రజల కోసం పని చేయాలని, "మున్సిపల్ ఉద్యోగం ఒక సామాజిక బాధ్యత, దాన్ని సద్వినియోగం చేసుకోవాలి" అని బత్తుల లక్ష్మారెడ్డి కోరారు. "మీ సమస్యలను మేము పరిష్కరిస్తాం, మీరు ప్రజలకు సహకరించండి" అని ఆయన తెలిపారు.అక్టోబర్ 02న గాంధీ జయంతి సందర్భంగా మిర్యాలగూడలో స్వచ్ఛ భారత్ కార్యక్రమం నిర్వహించబడుతుంది. అలాగే రాబోయే బతుకమ్మ పండుగ సందర్భంగా మున్సిపల్ సిబ్బంది ఆడపడుచులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా పనిచేయాలని సూచించారు.అనంతరం, మున్సిపల్ సిబ్బంది తమ సమస్యలను వివరిస్తూ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్‌కి తెలియజేశారు. సబ్ కలెక్టర్ స్పందిస్తూ, "మీ సమస్యలన్నింటినీ పరిగణనలోకి తీసుకున్నాం. త్వరలోనే మున్సిపల్ కమిషనర్‌తో చర్చించి పరిష్కారాలు అందిస్తాం" అని అన్నారు. మిర్యాలగూడ పట్టణాన్ని స్వచ్ఛంగా తీర్చిదిద్దేందుకు అందరూ కలిసి పనిచేయాలని సూచించారు. ఈ సమావేశంలో మున్సిపల్ అధికారులు, సిబ్బంది, కాంగ్రెస్ నాయకులు, మరియు బి ఎల్ ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

## దయాను వృద్ధాశ్రమం జన్మదిన సందర్భంగా 5000 రూపాయలు విరాళం



**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి**

మిర్యాలగూడ లయన్స్ క్లబ్ మెయిన్ క్లబ్ ఆధ్వర్యంలో, దయాను వృద్ధాశ్రమంలో వృద్ధులకు పండ్లు మరియు ఆశ్రమ నిర్వహణకు ఐదువేల (5000) రూపాయలు డాక్టర్ కీర్తిశేషులు ధరణి కోట హనుమంత రావు జన్మదిన సందర్భంగా ఆయన ధర్మపత్ని మంజుల కుమారుడు డాక్టర్ అన్వేష్, మరియు కుటుంబ సభ్యులు నిర్వహించబడింది.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు యనగండ్ల లింగయ్య, కోశాధికారి బియ్యం నాయుడు, శ్రీనివాస్ నాయుడు,తాల్లవీరప్పగూడెం సర్పంచ్ మంచాల కనకయ్య,చారుగండ్ల మల్లికార్జున్, శింగిరికొండ రమేష్ పాల్గొన్నారు.

## చంద్రుగొండలోని ఓ రైస్ మిల్లు పై టాస్క్ ఫోర్స్ తనిఖీ



**తరంగాలు / నర్సంపేట ఆర్సీ :-**

వరంగల్ పోలీస్ టాస్క్ ఫోర్స్. నెక్కొండ పోలీసు స్టేషన్ ఆధ్వర్యంలో చంద్రుగొండ సమీపంలో గల మల్లికార్జున రైస్ మిల్ లో సంయుక్తంగా తనిఖీ జరిపిన టాస్క్ ఫోర్స్ పోలీసులు 62 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని పట్టుకోవడం జరిగింది. అందులో భాగంగా సంఘని సూరయ్య ,సన్నాఫ్ ముత్తయ్య, ఏజ్ 48 రెసిడెన్స్ ఆఫ్ చంద్రగొండ. రేషన్ బియ్యం తీసుకువచ్చిన మరొక వ్యక్తి జటోత్ యాకూబ్. ర్ /ఓ ఆర్కే తండా, చెన్నారావుపేట మండలం ఇద్దరి దగ్గర స్వాధీన చేసుకోవడం జరిగింది అదే విధంగా బియ్యంతో పాటు టీవీఎస్ చాంప్ బండి. ఒక వెయిటింగ్ మిషన్ స్వాధీన పరచుకోవడం జరిగినది తదుపరి అట్టి బియ్యాన్ని సివిల్ సప్లై వారికి అప్పగించిన తరువాత నెక్కొండ ఎస్ ఐ మహేందర్.విచారణకు కేసు నమోదు చేయడం జరిగింది.

## గ్రామపంచాయతీ క్లీన్ అండ్ గ్రీన్ గా ఉండాలని అదే మన గోల్

**- పారిశుద్ధ పనుల్లో అశ్రద్ధ వహించవద్దు**

**-డిపిఓ చంద్రమౌళి**





**పినపాక /తరంగాలు**

గ్రామాల అభివృద్ధిలో గ్రామ పంచాయతి ప్రత్యేక అధికారుల విధులు, బాధ్యతలు చాలా ముఖ్యమైనవని డిపిఓ చంద్రమౌళి తెలిపారు.మంగళవారం పినపాక మండలంలో డి ఎల్ పి ఓ సుధీర్ కుమార్ తో కలిసి ఆకస్మికంగా పర్యటించారు. భూపాలపట్నం,పినపాక,జానంపేట గ్రామపంచాయతీలను సందర్శించి చెత్త నుండి సేంద్రియ ఎరువుల తయారీ విధానాన్ని పరిశీలించారు. ప్లాస్టిక్ వ్యర్థాలను ఉపయోగించి తయారు చేసే ఎకో బ్రిక్స్ తయారీ ని సైతం ఆయన పరిశీలించారు. గ్రామంలో ప్రతి ఇంటి నుండి చెత్తను సేకరించేటట్లు చూడాలని ఆ చెత్తలో ప్లాస్టిక్ ని వేరుచేసి ఎకో బ్రిక్స్ గాను, కంపోస్ట్ గాను తయారు చేయాలని ఆ గ్రామ పంచాయతీ కార్యదర్శి లకు సూచించారు. ఇంటి పన్ను వసూలు విధానంలో జాప్యం లేకుండా చూడాలని ఆయన తెలిపారు. గ్రామాల్లో పారిశుధ్య కార్యక్రమాలు చాలా ముఖ్యమని మండల ప్రత్యేక అధికారులు గ్రామాల్లో వారంలో రెండు రోజులు తనిఖీలు చేస్తూ పర్యవేక్షణ చేయాలని తెలిపారు.మన గ్రామపంచాయతీ క్లీన్ అండ్ గ్రీన్ గా ఉండాలని అదే మన గోల్ అని తెలిపారు. వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున పారిశుధ్య కార్యక్రమాలను ముమ్మరంగా చేపట్టాలని పేర్కొన్నారు. గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారులు పర్యవేక్షణ చేయటం వల్ల గ్రామాలు స్వచ్ఛతను సంతరించుకుని వ్యాధులు దరిచేరని సమాజం ఏర్పడుతుందన్నారు. అనంతరం రహదారి ఆక్రమిత విస్తృత పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ వెంకటేశ్వరరావు, గ్రామపంచాయతీ సెక్రటరీలు, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# అక్రమాలకు పాల్పడ్డ పినపాక తహసీల్దార్ ని విధుల నుంచి తొలగించి చర్యలు తీసుకున్న కలెక్టర్ కి ప్రత్యేక ధన్యవాదాలు

**-తహసీల్దార్ అక్రమాలపై ప్రత్యేక అధికారిని నియమించి పూర్తిస్థాయి ఎంక్వయిరీ చేయాలి**
**-బీఆర్ఎస్ పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధికార ప్రతినిధి కోలేటి భవాని శంకర్**



**పినపాక/తరంగాలు**
ఏజెన్సీ నిబంధనలు అతిక్రమించి ఇష్టా రీతిన డబ్బులు దండుకున్న తహసీల్దార్ ని విడుదల నుంచి తొలగించి శాఖపరమైన చర్యలు తీసుకున్న భద్రాద్రి కొత్తగూడెం కలెక్టర్ పాటిల్ కి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధికార ప్రతినిధి కోలేటి భవాని శంకర్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన పినపాకలో స్వగృహంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. విధుల నుంచి తొలగించబడ్డ తహసీల్దార్ తోట సూర్యనారాయణ పార్లమెంటు ఎన్నికలకు ముందు పదవి బాధ్యతలు స్వీకరించాని. స్వీకరించిన కొద్ది రోజులకే కొంతమంది బ్రోకర్లను ఏర్పాటు చేసుకొని తహసీల్దార్ కార్యాలయాన్ని కేజీల లెక్కన అమ్ముకున్నారని ఆరోపించారు. ఏజెన్సీలో గిరిజన, గిరిజనేతర అని తేడా లేకుండా చట్టానికి విరుద్ధంగా పట్టాలు చేసి రూ.2 కోట్ల అవినీతికి పాల్పడ్డాడని తమ దగ్గర సమాచారం ఉందని తెలిపారు. ఎకరాకు లక్ష నుండి రెండు లక్షలు తీసుకొని వారసత్వ పట్టాలు మంజూరు చేసినాడు. గత రెండు మూడు సంవత్సరాలు, ఇటీవల కొన్న గిరిజనుల నుంచి గిరాజనేతరులు కొనుగోలు చేసిన భూములకు సైతం పట్టాలు చేసి పాసు బుక్ ఇప్పించారని అన్నారు. సూర్యనారాయణ తహశీల్దార్ గా విధులు నిర్వహించిన సమయంలో భూములకి ఇచ్చిన అన్ని పట్టాదారు పుస్తకాలపై విచారణ చేయడానికి ప్రత్యేక అధికారిని నియమించాలని జిల్లా కలెక్టర్ ని భవాని శంకర్ కోరారు.ఏజెన్సీ ప్రజల అమాయకత్వాన్ని ఆసరా చేసుకుని అధికారులు దోచుకోవడం తగదని. నిస్వార్ధంగా సేవలించాలని ఆయన అధికారులకు సూచించారు.

# ధరణిలో ప్రతి కేసును నాణ్యత ప్రమాణాలతో పరిష్కారం

**-అదనపు కలెక్టర్ పి బెన్ షాలోమ్**



**తరంగాలు, ఆలేరు ఆర్సీ :**
యాదాద్రి భువనగిరి జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ ఒక్క ప్రకటనలో వారు ధరణిలో ప్రతి కేసును నాణ్యత ప్రమామాలతో పరిష్కరిస్తున్నట్లు తెలిపారు. ధరణిలో ఇప్పటి వరకు 7800 దరఖాస్తులను పరిష్కరించడం జరిగిందని, మిగిలిన 4700 దరఖాస్తులను త్వరలోనే వేగంగా పరిష్కరిస్తామని తెలిపారు.

# గొంగిడి సునీత మహేందర్ రెడ్డి పైన అనుచిత వ్యాఖ్యలు చేసిన వారు క్షమాపణ చెప్పాలి



**తరంగాలు, ఆలేరు ఆర్సీ:**
గొంగిడి సునీత మహేందర్ రెడ్డిని విమర్శించే స్థాయి యాదగిరిగుట్ట కాంగ్రెస్ పార్టీ మండల ప్రెసిడెంట్ బాలరాజ్ గౌడ్ కి లేదని గుర్తు చేశారు. స్థాయిని మరిచి విమర్శలు చేయడం బాలరాజ్ గౌడ్ కి తగదని టిఆర్ఎస్ పార్టీ మండల ప్రెసిడెంట్ కర్రె వెంకటయ్య హితవు పలికారు. మొన్న జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో యాదగిరిగుట్ట దేవస్థానంకి నయా పైసా తేలేని ఎమ్మెల్యే ఐలయ్య చేతగాని తనానికి నిదర్శనం అని చెప్పుకొచ్చారు. రేవంత్ రెడ్డి తోటి కొట్లాడి యాదగిరిగుట్ట అభివృద్ధికి నిధులు తీసుకొచ్చే దమ్ము బీర్ల ఐలయ్యకు లేదని తెలిపారు. కెసిఆర్ హయాంలో యాదగిరిగుట్ట ఎంతో అభివృద్ధి చెందిందని తెలంగాణ ప్రజలందరికీ కెసిఆర్ ఒక పవిత్ర పుణ్యక్షేత్రాన్ని అందించారని తెలిపారు. సమైక్య పాలనలో అభివృద్ధికి నోచుకపోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి టెంపుల్ ని తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు తర్వాత ప్రత్యేక దృష్టి పెట్టి కెసిఆర్ దాదాపు 1200 కోట్లతో ఒక పవిత్ర పుణ్యక్షేత్రాన్ని నిర్మించారని కాంగ్రెస్ పార్టీ వాళ్లు తెలుసుకోవాలని సూచించారు.

# పాలనలో విఫలమైన రేవంత్ ప్రభుత్వం

**-మాజీ మంత్రి జగదీష్ రెడ్డి**




**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి**
మిర్యాలగూడ నియోజకవర్గంలోని రెడ్డి కాలనీలో గల బీఆర్ఎస్ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యేలు నల్లమోతు భాస్కర్ రావు, తిప్పన విజయసింహా రెడ్డి లతో కలిసి బీఆర్ఎస్ నాయకుడు, మాజీ మంత్రి జగదీష్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. ఆయన చేసిన వ్యాఖ్యలు ఈ విధంగా ఉన్నాయి:గత తొమ్మిది నెలలుగా రాష్ట్రంతో పాటు ఉమ్మడి నల్గొండ జిల్లాలో పరిపాలన పూర్తిగా పడకేసింది. కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని తిరోగమనంలో నడిపిస్తుంది. ఉన్న వ్యవస్థలను సరిగా నడపలేకపోతున్న ఈ ప్రభుత్వం విద్య, వైద్యం, ప్రాజెక్టులకు నీళ్లను కూడా సమకూర్చలేకపోతోంది. తెలంగాణ రాష్ట్రం అంటేనే భయపడేలా వ్యవస్థలను నాశనం చేస్తున్నారు. కొత్తగా ఏమీ నిర్మించకుండా ఉన్నవి కూలగొట్టడమే ఈ ప్రభుత్వంలో చూస్తున్నాం.జగదీష్ రెడ్డి అన్నారు, నల్గొండ జిల్లాలోని ఇద్దరు మంత్రులు కూడా పరిపాలనలో అసమర్థంగా వ్యవహరిస్తున్నారు. కృష్ణా-గోదావరి నీళ్ల విషయంలో ఈ మంత్రులకు అవగాహన లేదు. మంత్రుల నిర్లక్ష్యంతో నీళ్లు సముద్రంలో కలుస్తున్నాయి, పంటలు ఎండిపోతున్నాయి. గత 60 ఏళ్ల కాంగ్రెస్ పాలనలో ఉన్న పరిస్థితులే ఇప్పుడు తొమ్మిది నెలల్లోపునరావృతమవుతున్నాయి.ఖమ్మం జిల్లా మంత్రుల కారణంగా నాగార్జునసాగర్ కెనాల్‌కు గండిపడింది" అని ఆయన ఆరోపించారు. "మేము ఖమ్మం జిల్లాకు నీళ్లు తీసుకుపోవద్దు అనడం లేదు, కానీ మంత్రుల నిర్లక్ష్యంతో సాగర్ కాలువలకు గండి పడింది. నేను మంత్రిగా ఉన్నప్పుడు ఎలాంటి సమస్యలు లేవు, కెనాల్‌కు గండిపడినప్పుడు ఏడు రోజుల్లోనే మరిష్టిపెట్టాం. కానీ ఇప్పుడు 20 రోజులు గడిచినా పరిష్కారం లేదు."జీవో 33 వల్ల నల్గొండ, సూర్యాపేట జిల్లాలకు నష్టం"జగదీష్ రెడ్డి అన్నారు, "సుప్రీం కోర్టు లెంపకాయితో పాటు కౌన్సిలింగ్ కూడా ఇంకా ప్రారంభం కాలేదు. మెడికల్ కాలేజీలలో చేరే విద్యార్థులకు ప్రభుత్వం ఎలాంటి అవగాహన కల్పించడం లేదు."కేసీఆర్ హయాంలో జరిగిన అభివృద్ధి""గత పదేళ్లలో కేసీఆర్ నాయకత్వంలో 1000కి పైగా గురుకులాలు, 30 మెడికల్ కాలేజీలు ప్రారంభించబడ్డాయి. కానీ ఇప్పుడు పోలీస్ రాజ్యం నడుస్తోంది. అధికార పార్టీ తప్పులను ప్రశ్నిస్తే అక్రమ కేసులు పెడుతున్నారు. మీడియాను కూడా బెదిరిస్తున్నారు. పోలీసు అధికారులు చట్టప్రకారం పని చేయకపోతే, తప్పుడు కేసులు పెడితే, వారు తప్పనిసరిగా శిక్షను ఎదుర్కోవలసి ఉంటుంది," అని హెచ్చరించారు.ఇక, రైతు భరోసా అమలు చేయాలి"రాష్ట్రంలో రైతులకు రుణమాఫీని తక్షణమే అమలు చేయాలని, రైతు భరోసా పథకాన్ని వెంటనే ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు.

# 10 ఎకరాల లోపు సాగు రైతులకు రైతు భరోసా తక్షణమే వర్తింప చేయాలి

**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి**
భూ సమస్యల పరిష్కారానికి డిజిటల్ సర్వే చేపట్టాలి రైతాంగ సమస్యలను పరిష్కరించాలని అక్టోబర్ 15న మండల కేంద్రాల్లో ఆందోళనలుఏఐకెఎఫ్ రాష్ట్ర కమిటీ సమావేశం నిర్ణయం రైతుల పెట్టుబడి సహాయం కోసం 10 ఎకరాల లోపు సాగు చేసే రైతులందరికీ తక్షణమే రైతు భరోసా అమలు చేసి, వారి ఖాతాల్లో డబ్బులు జమ చేయాలని, అలాగే రైతులు పండించే అన్ని రకాల వరి ధాన్యాలకు క్వింటాకు ?500 బోనస్ ఇవ్వాలని అఖిల భారత రైతు సమాఖ్య (ఏఐకెఎఫ్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేష్ డిమాండ్ చేశారు. మంగళవారం అఖిల భారత రైతు సమాఖ్య రాష్ట్ర కమిటీ సమావేశం రాష్ట్ర అధ్యక్షులు వసుకుల మట్టయ్య అధ్యక్షతన స్థానిక ఓంకార్ భవన్‌లోని బిఎన్ హాల్లో జరిగింది. ఈ సమావేశంలో రాష్ట్రంలో రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలు, ప్రభుత్వ విధానాలపై చర్చించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ, "రాష్ట్రంలో కోటి 30 లక్షల ఎకరాల సాగు అవుతోంది. కానీ, ప్రభుత్వ విధానాల వల్ల, అధిక వర్షాలతో రైతుల పరిస్థితి ఆందోళనకరంగా మారింది. ఉత్పత్తి ఖర్చులు పెరగడంతో పాటు అధిక వర్షాల కారణంగా పంటలు నష్టపోయి, రైతులు ఆర్థిక సంక్షోభంలో పడుతున్నారు. ముఖ్యమైన పంటలైన పత్తి, మొక్కజొన్న తీవ్రంగా దెబ్బతిన్నాయి. కేవలం వరి పంటే కొంత ఆశాజనకంగా ఉంది." రమేష్ ప్రభుత్వంపై విమర్శలు చేస్తూ, "పంటలు కోల్పోయిన రైతులను ఆదుకోవడానికి ఎకరాకు 10,000 ఇవ్వాలని చెప్పి నేటికీ సర్వే చేయలేదు. రెండేళ్ల క్రితం విన్నపించిన రైతుల రుణమాఫీ కూడా పూర్తి స్థాయిలో అమలు చేయలేదు. 72 లక్షల మంది రైతులలో కేవలం 12 లక్షల మందికే రుణాలు మంజూరు చేశారని, రైతులకు ఇచ్చిన హామీలు పూర్తిగా నెరవేర్చడం లేదని," అన్నారు. అలాగే, "రైతులు పండించిన వరి ధాన్యానికి క్వింటాకు ?500 బోనస్ ఇస్తామని ప్రభుత్వం ప్రకటించినప్పటికీ, అది కేవలం సన్నరకం వరి ధాన్యానికి మాత్రమే వర్తించడం సరైంది కాదు," అని రమేష్ వ్యాఖ్యానించారు.రైతాంగ సమస్యల పరిష్కారంకై అక్టోబర్ 15న రాష్ట్రవ్యాప్తంగా అన్ని మండల కేంద్రాల్లో ఆందోళనలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ ఆందోళనలను రైతులంతా జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో రాష్ట్ర గౌరవ అధ్యక్షులు వల్లెపు ఉపేందర్ రెడ్డి, రాష్ట్ర నాయకులు గుండెబోయిన చంద్రయ్య, మహమ్మద్ ఇస్మాయిల్, వక్కల కిషన్, సింగతి మల్లికార్జున్, నాగేల్లి కొమరయ్య, కర్ర రవీందర్ గౌడ్, ప్రభాకర్ రెడ్డి, మారయ్య, అంజయ్య, పెంటయ్య, ఓడ్డే నర్సింలు తదితరులు పాల్గొన్నారు.




# పార్థివ దేహానికి పూలమాల వేసిన' సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి.



**తరంగాలు / నర్సంపేట ఆర్సీ :-**
ఈరోజు నెక్కొండ మండల అప్పర్రావుపేట గ్రామానికి చెందిన గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిప్పని రమేష్. సతీమణి తిప్పని రామదేవి ఈరోజు అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది ఆమె మృతదేహం పై పూలమాలవేసి నివాళులు అర్పించిన నర్సంపేట నియోజకవర్గం టి పి సి సి సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి.ఈ కార్యక్రమంలో నెక్కొండ మార్కెట్ చైర్మన్ రావుల హరిష్ రెడ్డి. నెక్కొండ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్. ఓబీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాచకొండ రఘు. మండల నాయకులు కూసుమ చెన్నకేశవులు. ఈదునూరి సాయి కృష్ణ. మార్కెట్ కమిటీ డైరెక్టర్ రావు మైపాల్ రెడ్డి. వరంగల్ జిల్లా ఎన్ ఎస్ యు ఐ ( డబ్ల్యూ) ప్రెసిడెంట్ బోడ శ్రీకాంత్ నాయక్ గ్రామ మాజీ ఉపసర్పంచ్ ఉడుముల అశోక్ వెంకటాపురం గ్రామ మాజీ సర్పంచ్ వంగాల బాబు మాజీ ఎంపీటీసీ మచ్చ వీరన్న గ్రామ నాయకులు వ్యాసం హరికృష్ణ ఉడుగుల వెంకటేశ్వర్లు ఉడుగుల క్రాంతి గుజ్జేటి రవి, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు..

# నిజాంపేటలో స్వచ్ఛతా హి సేవా కార్యక్రమం..!!

**మెదక్ జిల్లాతరంగాలు**
మెదక్ జిల్లాలోని స్వచ్ఛతా హి సేవ కార్యక్రమంలో నిజాంపేట పాఠశాల విద్యార్థులు ప్లాస్టిక్ రహిత సమాజంపై నాటికలు ప్రదర్శించి, పరిశుభ్రతపై అవగాహన కల్పించారు.జిల్లా పంచాయతీ అధికారి యాదయ్య నిజాంపేట మండలంలో పర్యావరణ స్వచ్ఛతకు పిలుపునిచ్చారు. జిల్లా పరిషత్ హై స్కూల్లో డ్రాయింగ్, వ్యాసరచన పోటీలు నిర్వహించారు. విద్యార్థులు ప్లాస్టిక్ రహిత సమాజంపై నాటిక ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో పచ్చదనం, పరిశుభ్రతపై అవగాహన కల్పించడం ముఖ్య ఉద్దేశంగా ఉంది. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు స్వచ్ఛతా హి సేవ కార్యక్రమం నిర్వహించి, గ్రామస్థులు మరుగుదొడ్ల వినియోగంపై దృష్టి పెట్టాలని సూచించారు.పరిసరాల పరిశుభ్రత పాటించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని యాదయ్య అన్నారు. గ్రామస్తులలో పరిశుభ్రతపై అవగాహన పెంచాలన్నారు.మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించిన అధికారులు, విద్యార్థులకు సరైన ఆహారం అందించాలని పాఠశాల సిబ్బందికి సూచించారు.కార్యక్రమంలో ఎంపీడీవో రాజిరెడ్డి, ఎంపీఓ ప్రవీణ్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జ్ఞానమాల, గ్రామ కార్యదర్శి నర్సింలు పాల్గొన్నారు. స్వచ్ఛతా హి సేవ కార్యక్రమం విద్యార్థులలో పరిశుభ్రతపై చైతన్యం పెంచడంతో పాటు పర్యావరణ పరిరక్షణకు దోహదపడింది.ఈ కార్యక్రమం ద్వారా గ్రామస్తులు కూడా పరిశుభ్రతపై మరింత అవగాహన పెంచుకొని, ప్లాస్టిక్ రహిత సమాజం వైపు ముందడుగు వేస్తున్నారు.



# షాద్ నగర్ నూతన డిటెక్టివ్ ఇన్ స్పెక్టర్ గా ప్రశాంత్

**షాద్ నగర్, తరంగాలు**
రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ డిటెక్టివ్ ఇన్ స్పెక్టర్ గా ప్రశాంత్ ను పోలీసు శాఖ నియమించింది. గతంలో ఇక్కడ డీఐగా పనిచేసిన రాంరెడ్డి ఓ చోరీ కేసుకు సంబంధించి మహిళను చిత్రహింసల గురిచేసారన్న ఆరోపణలపై సస్పెన్షన్ వేటుకు గురయ్యారు. దీంతో డిఐ పోస్టు ఖాళీ అయింది. తాజాగా పోలీసు ఉన్నతాధికారులు ఆయన స్థానంలో ప్రశాంత్ ను నియమించారు. ప్రశాంత్ సంగారెడ్డి, హైదరాబాద్ ప్రాంతాల్లో ఏసీబీ విభాగంలో పనిచేశారు.

తరంగాలు Tharangalu Daily News Paper

## ఇంపాక్ట్ ట్రెయిన్ ద ట్రెయిన్ వర్క్ షాప్ కార్యక్రమంలో తన ప్రతిభను కనపరిచి, అవార్డులు అందుకున్న నీరుపేద బిడ్డ జ్యోతి.



తరంగాలు / నర్సంపేట ఆర్సీ :-
హైదారాబాద్ లో ఈ నెల 21, 22 వ తేదీలలో జరిగిన ఇంపాక్ట్ ట్రెయిన్ ద ట్రెయిన్ వర్క్ షాప్ కార్యక్రమంలో 60 మందితో నిర్వహించిన అన్ని రకాల పోటీ పరీక్షల్లో వరంగల్ జిల్లా నర్సంపేట మండలం రామావరం గ్రామానికి చెందిన నిరుపేద బిడ్డ జినుకల జ్యోతి తన యొక్క ప్రతిభను కనపరచి ఇంపాక్ట్ ట్రైనర్ తో పాటు బెస్ట్ ఫర్ఫార్మెన్స్ ప్రశంసాపత్రంతో పాటు అవార్డును అందుకున్నారు. ఒక నిరుపేద బిడ్డకు అరుదైన గౌరవం దక్కడం జరిగింది. ఈ సందర్భంగా జ్యోతి మాట్లాడుతూ ఇంపాక్ట్ రూపకర్త గంప నాగేశ్వర్ రావు స్థాపించిన స%శీ%స్థలో తనవంతు కర్తవ్యాన్ని నిర్వహిస్తూ ముందుకెళ్తానని నాతో పాటు సమాజంలో అందరూ బాగుండాలి... అందులో నేనుండాలి... అనే అభిప్రాయంతో నా బాధ్యతను నిర్వహిస్తున్నానని ప్రమాణం చేయడం జరిగిందని జ్యోతి తెలిపారు. నాకు ఈ అవార్డు దక్కడం దాన్ని నేను అందుకోవడం చాలా గర్వంగా ఉందని సంతోషం వ్యక్తం చేశారు. ముఖ్యంగా నేను ఈ అవార్డు అందుకోవడానికి తనకు సహకరించిన ప్రతి ఒక్కరికీ జ్యోతి హృదయ పూర్వక ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలియజేశారు.

## దేశం సంపూర్ణంగా అభివృద్ధి చెందాలంటే బిజెపిలో చేరండి

**-మొలుగూరి శ్రీనివాస్ బిజెపి జిల్లా కార్యదర్శి....**



తరంగాలు/సంగెం
సంగెం మండలం లోని ముమ్మిడివరం, ఏల్గూర్ స్టెషన్, కోత్తగూడెం గ్రామాల్లో బి జె పి సభ్యత్వ నమోదు కార్యక్రమంలో చేపట్టారు ఈ సందర్భంగా బిజెపి వరంగల్ జిల్లా కార్యదర్శి మొలుగూరి శ్రీనివాస్ ఛౌకీధార్ మాట్లాడుతూ దేశం సంపూర్ణంగా అబివృద్ధి చేందలంటే బిజెపి లో చేరండి ప్రతి ఒక్కరూ భారత దేశ అభివృద్ధి కోరుకొని భారతీయ జనతా పార్టీలో చేరండ అని ప్రతి పోలింగ్ బూత్ లో 200 సభ్యత్వాలు చేయాలన్నారు. 2047 వికసిత్ భారత్ లక్ష్యంగా ప్రధానమంత్రి అభివృద్ధి చెందిన దేశంగా చేయాలనె లక్ష్యంతో మోడీ పనిచేస్తున్నారు. బిజెపి తోనే దేశ అభివృద్ధి సాధ్యపడుతుందని దేశ రక్షణ కోసం బిజెపి పార్టీలో చేరండి సభ్యత్వం నమోదు కోసం 8800002024 నెంబర్ కు మిస్డ్ కాల్ ఇచ్చి సభ్యత్వం పొందాలని అన్నారు. ఈకార్యక్రమంలో పాల్గొన్న వారు లక్క శ్రీనివాస్ సతీష్ పరికీ స్వామి వాసం సురేష్ వడ్డి దేవేందర్ రెడ్డి రోట్టె రాంబాబు పాల్గొన్నారు.

# 319 కేజీల గంజాయి పట్టివేత.

**-రూ. కోటీ విలువ చేసే గంజాయి స్వాధీనం.**
**-కీలక నిందితులు మునవర్ అలీ, దాత్తు పంచాల అరెస్టు**



పినపాక/తరంగాలు
ఆంధ్రా ఒరిస్సా బార్డర్ నుంచి పెద్ద మొత్తంలో హైద-రాబాద్‌కు తరలిస్తున్న 319 కేజీల గంజాయిని భద్రాచలం ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ పరిధిలో పట్టుకున్నారని ఎక్సైజ్ ఎన్ఫోర్స్ మెంట్ డ్కెరెక్టర్ వీబీ కమలాసన్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. రూ. కోటీ విలువ చేసే గంజాయి వాహనాలను, పది మంది నిందితులను, రెండు కార్లను,మూడు బ్కెకులను, తొమ్మిది సెల్ ఫోన్లను , పది మంది నిందితులను పట్టుకున్నామని తెలిపారు.కుటుంబంపై గంజాయి నేరాల మరకలు. నిన్న మొన్నటి వరకు తండ్రి సదాయ్య గంజాయి అక్రమ రవాణకు పాల్పడుతూ జ్కెలుపాల్కెతే.. నేడు భార్య అపర్ణ కుమారుడు నేరళ్ల అఖిల్ గంజాయి అక్రమ రవాణ చేస్తు ఎక్సైజ్ పోలీసులకు పట్టుబడ్డారు. వీరికి మూడు రాష్ట్రాల్లో ఎన్ని కేసులు పెట్టినా. గంజాయి అక్రమ రవాణ మార్గంలో ప్రయాణం చేస్తు నేరాలకు పాల్పడుతూ దర్జాగా తిరుగుతున్న మునవర్ అలీని ఎక్సైజ్ పోలీసులు అరెస్టు చేశారు.తీగలాగితే డొంకంతా కదిలినట్లుగా మునవర్ అలీ పట్టుబ డిన నిందితులతో సంబంధం కలిగి ఉండడం కొస మెరుపు. భర్త గంజాయి అలవాటు పడితే.. భార్య మందలించాలి. కొడుకు గంజాయికి అలవాటు పడితే తండ్రి మందాలించాలి. కాని భర్త, భార్య, వారి కొడుకు కుటుంబం అంతా కలిసి గంజాయి వ్యాపారాన్ని కుటుంబ వ్యాపారంగా మార్చుకున్న తీరు అందరిని విస్మయానికి గురి చేసింది. భద్రాద్రికొత్తగూడెం జిల్లా భద్రాచలంలో ఎక్సైజ్ అధికారులు తనిఖీల్లో భారీగా గంజాయిని స్వాధీనం చేసుకొని పది మంది నిందితులను అదుపులోకి తీసుకోవడం జరిగింది.ఇందులో ప్రధానంగా ఒక కుటుంబం పూర్తిగా గంజాయి విక్రయాల వ్యాపారంగా చేసుకొని జీవిస్తూ గతంలో కూడ పలు నేరాలలో ఉండడం గమర్హనం. పెద్దపల్లి జి ల్లా పాలకుర్తి మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన నేరుళ్ల అపర్ణ , కుమారుడు నేరేళ్ల అఖిల్ అంధ్రా ఒరిస్సా సరిహద్దు నుంచి కారులో 100 కిలలో గంజాయిని తరలిస్తూ తల్లికొడుకులు పట్టుబ డడం ఒకంత విస్మయానికి గురి చేస్తుంది.నేరేళ్ల అపర్ణ భర్త నేరేళ్ల సదాయ్య కూడ గంజాయి వ్యాపారం చేస్తూ పలుమార్లు పోలీసులకుచిక్కి జ్కెలు పాలయ్యాడు. ఈక్రమంలో ఆతడి వ్యాపారాన్ని ముందుకు తీసుక వెళ్లడానికి అతని భార్య, కుమారుడితో కలిసి గంజాయి దందాను కొనసాగిస్తుంది. వీరి వద్ద నుంచి నేరేళ్ల అపర్ణ భర్త సదయ్యకు మిత్రుడ్కెన నిమాజాబాద్ జి ల్లా కేంద్రానికి చెందిన మహ్మద్ మునవర్ అలీ అనే అతడు కూడ చేతులు కలిపాడు. మునవర్ అలీ నేరేళ్ల అపరర్ణ భర్త గతం ఇద్దరు కలిసి గంజాయి వ్యాపారం చేయగా ఇద్దరు 2017లో విజయవాడలోని భవాణి పురం పోలీస్ స్టేషన్‌లో గంజాయిలో కేసులో అరెస్టు కాబడి జ్కెలుకు వెళ్లారు. ఐనా తమ తీరు మార్చుకొని నేరేళ్ల సదయ్య కుటుంబ మరియు మునవర్ అలీ ఇదే దందా ను కొనసాగిస్తూ మహారాష్ట్ర, నిజామాబాద్ మొదల్కెన ప్రాంతాల్లో అమ్మకాలు చేస్తున్నాడు.ఈ క్రమంలో నేరేళ్ల అపర్ణ అమె కొడుకు నేరేళ్ల అఖిల్ ఇద్దరు నిజామాబాద్‌కు చెందిన మునవర్ అలీ కోసం గంజాయి తరలిస్తు ఉండగా భద్రాచలంలో నమ్మదాగిన సమాచారంతో దాడి చేసి వీరి దందాకు తెరదింపారు.ఏఓబీ ఆంధ్రా ఒరిస్సా బార్డర్ నుంచి గంజాయిని అక్రమ రవాణ చేసి తెలంగాణ, కర్ణాటక, మహారాష్ట్ర ప్రాంతాలకు సప్లయి చేస్తు కోట్లు గడిరచాడు.చివరకు హైదరాబాద్‌కు ఏపీ నుంచి గంజాయిని రవాణ చేయిస్తూ. భద్రాచలం ఎక్సైజ్ పోలీసులకు కీలక నిందితుడితులు మునవర్ అలీ, దాత్తు పంచాల్ పట్టుబడి కటకటాల పాలయ్యారు. వివరాల్లోకి వెళితే.ఏపీలోని పసుపులంక, చింతూరు, మోతుగూడెం ప్రాంతాల నుంచి మునవర్ అలీ అనే వ్యక్తి మరి కొంత మందితో 319 కిలోల గంజాయిని తరలిస్తున్న క్రమంలో గంజాయిని తీసుకవస్తున్న వారంత పట్టుబడ్డారు. వారిని విచారించగాని జామాబాద్‌కు చెందిన మునవర్ అలీ మరి కొంతమంది స్మగ్లర్లు గంజాయిని తీసుకవస్తున్నపుడు ఎక్సైజ్ పోలీసులు పది మందిని అరెస్టు చేశారు.

**-భారీగా కేసులు.**

మునార్ అలీపై భద్రాచలంలో నమోదు కాబ డిన కేసులతోపాటు గతంలో అనేకంగా కేసులు ఉన్నాయి. 2017లో ఎన్‌డీపీఎస్ కిందా వచ్చె గంజాయిని సరపరా చేస్తూ నిజామాబాద్ టౌన్ 4లో ఒక కేసు, 2018లో నిజామాబాద్ రూరల్‌లో ఒక కేసు, 2007లో మహారాష్ట్రంలోని పాట్నాలో ఒక కేసు, 2013లో నిజామాబాద్ రైల్వే పోలీస్ స్టేషన్‌ల ఒక కేసు, 2017లో బాచన్నపేట్, వరంగల్ జి ల్లాలో ఒక కేసు, 2017లో పత్తిపాడు ఈస్ట్ గోదావరి జి ల్లాలో ఒక కేసు, 2017లో ఏపీలోని భావానిపురం లో ఒక కేసు, 2017లో విజయవాడలోని ఉంగూటూరులో ఒక కేసు నమోదు అయ్యాయి. 2024 సెప్టెంబ రు 23న ప్రస్తుతంలో భద్రాచలంలో గంజాయి అక్రమ రవాణ కేసులో నిందితుడిగా మారిన మునవర్ అలీని ఎక్సైజ్ పోలీసులు అరెస్టు చేశారు.భద్రాచలం ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ సీఐ రహీమ్ ఉన్నీసా బేగం సిబ్బంది కలిసి ఐదు కేసుల్లో భారీ మొత్తంలో 319 కేజీల గంజాయిని పట్టుకున్నారు.

**-పట్టుకున్న గంజాయి వివరాలు.**

అంధ్రా ఒరిస్సా బార్డర్ (ఏఓబీ) నుంచి హైదారాబాద్‌కు తరలిస్తున్న 319 కేజీల గంజాయిని భద్రాచలం ఎక్సైజ్ శాఖ పోలీసులు పట్టుకున్నారు. గంజాయిని తరలిస్తున్న రెండు కార్లు, ఒక స్కూటీని, మూడు బ్కెక్‌లను 9 సెల్ ఫోన్ల ను ఎక్సైజ్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పట్టుకున్న గంజాయి విలువ రూ. 79.75 లక్షలు, రెండుకార్లు, స్కూటీ, బ్కెక్ విలువ రూ. 21 లక్షలు మొత్తంగా రూ. కోటీ ఉంటుందని అంచనా వేశారు. గంజాయితోపాటు రెండు కార్లు, ఒక స్కూటీతో రెండు బ్కెక్‌లు పాటు 9సెల్‌పోన్లను స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసుల్లో పది మంది అరెస్టుని అరెస్టు చేయగా నలుగురు పరారీలో ఉన్నట్లు తెలిపారు. ఏపీ పసుపులంక నుంచి హైదారాబాద్‌కు స్కూటీపై తరలిస్తున్న 14 కేజీల గంజాయిని, చిత్తూరు నుంచి హైదారాబాద్‌కు కారులో తరలిస్తున్న 100 కేజీలు, ఏపీ లోని మోతుగూడెం నుంచి హైదారాబాద్‌కు కారులో తరలిస్తున్న 180 కేజీల గంజాయిని భద్రాచలం చెక్‌పోస్టు వద్దా పట్టుకున్నారు. మరో రెండు కేసుల్లో 25 కేజీల గంజాయిని పట్టుకున్నారు.14 కేజీల గంజాయిని హైదారాబాద్‌కు తరలిస్తున్న క్రమంలో పతేనగర్ బాలనగర్‌కు చెందిన శక్తి రాహుల్, గోపిశెట్టి అక్షిత్‌లను అరెస్టు చేశారు.100 కేజీల గంజాయిని పట్టుకున్న కేసులో పెద్దాపల్లి జి ల్లా పాలకుర్తి మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన తల్లికుమారులు నేరెళ్ల అపర్ణ, నేరేళ్ల అఖిల్‌లను అరెస్టు చేశారు.180 కేజీల గంజాయి కేసులో బేగం బ జార్‌కు చెందిన దత్తు పంచాల్‌ను అరెస్టు చేశామని ఖమ్మం ఎక్సైజ్ డిప్యూటి కమిషనర్ జనార్ధన్‌రెడ్డి , అసిస్టేంట్ కమిషనర్ జి .గణేష్ ఈఎస్ జానయ్యలు తెలిపారు.20 కేజీల గంజాయిని హైదారాబాద్‌కు తరలించదానికి తరలిస్తున్న సమయంలో ఎస్టీఎఫ్ పోలీసులు పట్టుకున్నారు. ఈ కేసులో ఒరిస్సా మల్కాన్ గిరి ప్రాంతానికి చెందిన గణేష్, శేఖర్ చౌదారిలను అరెస్టు చేశారు.గుంటూరుకు చెందిన బనిగెల మహేస్, బాపట్లకు చెందిన చేగుడి దినేష్ ఐదు కిలోల గంజాయిని తీసుక వస్తు ఉండగా ఎస్టీఎఫ్ పోలీసులు పట్టుకున్నారు. గంజాయిని పట్టుకున్న భద్రాచలం సీఐలు రహీమ్ ఉన్నీసా బేగం, ఎస్ రమేష్, ఎస్సైలు కే.గౌతం, అల్లూరి సీతామారామరాజు, హెడ్ కానిస్టేబుల్ సయ్యద్ అలీం, కానిస్టేబుళ్లు కె. బాబు, వీరబాబు, రాకేష్, కిరణ్ కుమార్, నాగేశ్వర్‌రావులను ఎక్సైజ్ ఎన్ ఫోర్స్ మెంట్ డ్కెరెక్టర్ వీబీ కమలాసన్‌రెడ్డి అభినందించారు.

# ప్రజల పాలనలో ప్రజా సమస్యలు పట్టవా....?

**-విష జ్వరాల నుండి ప్రజలను కాపాడాలి**
**-రైతు భరోసాను వెంటనే అమలు చేయాలి అర్హులైన వారందరికీ రుణ మాఫీ చేసి ఇళ్లస్థలాలు ఇవ్వాలి**
**-విలేకరుల సమావేశంలో జూలకంటి**



తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి
రాష్ట్రంలో ప్రజా పాలన సాగుతుందని గొప్పలు చెప్పుకునే ప్రజా ప్రతినిధులు ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు పట్టించుకోరా అని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి ప్రశ్నించారు. రాష్ట్రంలో అనేక సమస్యలతో ప్రజలు సతమతమవుతున్నారని పారిశుధ్యం లోపించి విష జ్వరాలు టైఫాయిడ్, మలేరియా, డెంగ్యూ జ్వరాల సోకి అల్లాడిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విష జ్వరాల నుండి ప్రజలను కాపాడాలని, ప్రభుత్వ ఆసుపత్రులలో మెరుగైన వైద్యం అందించాలని డిమాండ్ చేశారు. ప్రైవేట్ ఆస్పత్రిలో వైద్య దోపిడిని అరికట్టాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాలలో మొబైల్ వైద్య బృందాలను పంపించి పేద ప్రజలకు వైద్య సేవలు అందించాలని కోరారు. ప్రధానంగా గ్రామీణ ప్రాంతాలలో సురక్షితమైన మంచినీరు అందించాలని, పంటలు ఎండిపోకుండా సాగునీరు ఇవ్వాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం కార్మికులకు అన్యాయం చేసే విధంగా కొత్తగా తీసుకొచ్చిన నాలుగు కార్మిక వ్యతిరేక చట్టాలను ఉపసంహరించుకునే విధంగా కేంద్రంపై రాష్ట్ర ప్రభుత్వం ఒత్తిడి తీసుకురావాలని డిమాండ్ చేశారు. కేంద్రం తీసుకువచ్చిన కొత్త చట్టాలు అమలు అయితే కార్మికుల హక్కులు హరించిపోతాయని పోతాయని ఆవేదన వ్యక్తం చేశారు. కనీస వేతన చట్టం అమలు అయ్యే విధంగా చూడాలని కోరారు. రాష్ట్రంలో ఇంకా 30 శాతం మంది రైతులకు రుణమాఫీ కాలేదని, అర్హులైన రైతులందరికీ రుణమాఫీ చేయాలన్నారు. ఆ ప్రక్రియను వెంటనే చేపట్టాలన్నారు. ప్రస్తుతం వ్యవసాయ సీజన్ కొనసాగుతుందని రైతు భరోసా కింద పెట్టుబడి సహాయం ఇవ్వకపోవడంతో రైతులు ప్రైవేట్ అప్పులను ఆశ్రయిస్తున్నారని, వెంటనే రైతుబంధు ఆర్థిక సాయం చేయాలని కోరారు. గత ప్రభుత్వం నిర్మించిన డబల్ బెడ్ రూమ్ ఇల్లు వృధాగా ఉన్నాయని వాటిని లబ్ధిదారులకు అందజేయాలని కోరారు. మిర్యాలగూడ నల్గొండ ప్రాంతాలలో అంతర్గత డ్రైనేజీ అస్తవ్యస్తంగా ఉందని, దాని ఫలితంగా మురుగునీరు రోడ్లపై చేరి ప్రజలు అనారోగ్యాల పాలవుతున్నారని తక్షణమే డ్రైనేజీ పనులను పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. అరులైన వారందరికీ, జర్నలిస్టులకు రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, ఇండ్ల స్థలాలు ఇవ్వాలని కోరారు. ఈ సమావేశంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు రవి నాయక్, డాక్టర్ మల్లు గౌతమ్ రెడ్డి, రాగిరెడ్డి మంగారెడ్డి, వరలక్ష్మి, ఎండి అంజాద్,లక్ష్మీనారాయణ, దయానంద తదితరులు పాల్గొన్నారు.

## ప్రధానోపాధ్యాయురాలు విజయ సుశీలకు ఘనంగా పదవీ విరమణ మహోత్సవం.



తరంగాలు/ ప్రతినిధి, కేసముద్రం:
జెడ్ పి హెచ్ ఎస్ ఉప్పరపల్లి లో ప్రధానోపాధ్యాయురాలుగా సేవలందించిన ఎం.విజయ సుశీలకు మంగళవారం పాఠశాలలో పదవీ విరమణ కార్యక్రమం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా పిఆర్టియు అధ్యక్షులు సంకు బద్రి నారాయణ,మరియు మిరియాల సతీష్ రెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తిలో వివిధ హొదాల్లో అంకితభావంతో వృత్తి పట్ల నిబద్ధతతో పనిచేశారని ఈ సందర్భంగా కొనియాడారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జ్ హెడ్మాస్టర్ ఎడ్ల సంపత్,పి ఆర్ టి యు మండల శాఖ అధ్యక్షులు జి,శ్రీధర్,జగన్మోహన్ రెడ్డి,రాజు,యాదగిరి నోడల్ అధికారులు పాల్గొన్నారు.అలాగే ఆర్.కోటేశ్వరులు,ఆర్.ఏకామ్రం,కొప్పుల శంకర్,వినోద్ రాజు నాగయ్య గీత,సురేష్,స్కూల్ కాంప్లెక్స్ ఉపాధ్యాయులు గ్రామ పెద్దలు,విద్యార్ధిని విద్యార్థులు, ఘనంగా సన్మానించడం జరిగింది.ఈ సందర్భంగా విద్యారంగానికి విజయ సుశీల చేసిన సేవలను కొనియాడారు.

## కోమటిరెడ్డి వెంకటరెడ్డిని విమర్శించే స్థాయి గొంగిడి సునీతకీ లేదు



**తరంగాలు ఆలేరు ఆర్సీ :**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి సోమవారం రోజు అత్యుత్సాహంతోటి నల్లగొండ ముద్దుబిడ్డ ఆర్ అండ్ బి మరియు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మీద అనుచిత వ్యాఖ్యలు చేయడం జరిగింది. ఈరోజు రాష్ట్రం అభివృద్ధి పథంలో నడుస్తుంది అంటే అందులో ప్రధాన పాత్ర కోమటి రెడ్డి వెంకట్ రెడ్డిది . వారి కృషితోటి ఈరోజు మల్లన్న సాగర్ ప్రాజెక్టు నీళ్లు విడుదల చేయడం జరిగింది. అలాంటి వ్యక్తి మీద మీరు నిందలు వేయడం సరికాదు. మీరు 10 సంవత్సరాల్లో చేయలేని అభివృద్ధి ఈరోజు ఆలేరు ముద్దుబిడ్డ బీర్ల ఐలయ్య నాయకత్వంలో ఆలేరు అభివృద్ధి జరుగుతుంది. ఇది చూసి ఓర్వ లేక మీరు ఈ విధంగా నిందలు వేయడం సరికాదు. ఈరోజు మిమ్మల్ని ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరు. మీరు కోమటిరెడ్డి వెంకటరెడ్డిని విమర్శించు స్థాయి కాదు. ఖబర్దార్ మరియొక్క సారి ఇలాంటి అనుచిత వ్యాఖ్యలు చేస్తే కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సహించరు. మంగళవారం రోజు పత్రిక సమావేశంలో ఆలేరు పట్టణ అధ్యక్షులు ఎం ఏ ఎజాస్ మరియు మాజీ ఎంపీపీ గంధమల అశోక్, రాష్ట్ర ఎస్సీ సెల్ కన్వీనర్ నీలం వెంకటస్వామి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎగిడి యాదగిరి , సముద్రాల సత్యం,కాంగ్రెస్ పార్టీ నాయకులు చింతల పని,తదితరులు పాల్గొని మాట్లాడారు.

## తోగరు సారంగం కుటుంబానికి 50 కేజీల బియ్యం పంపిణీ



నెక్కొండ మండల సొసైటీ డైరెక్టర్ మానవత్వం చాటుకున్న తీరు అందరిని ఆకట్టుకుంటున్నది. ఇటీవల చిన్నకోర్పోల్ గ్రామంలో అనారోగ్యంతో బారాస యువజన నాయకులు తోగరు సారంగం మరణించటం బాధాకరమని నర్సంపేట మాజీ శాసన సభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి ఆదేశాల మేరకు, వరంగల్ జిల్లా మాజీ జెడ్పీ ఫ్లోర్ లీడర్ పెద్ది స్వప్న సహకారంతో సొసైటీ డైరెక్టర్ కేతిరెడ్డి లక్ష్మీశ్యామ్ రెడ్డి సమక్షంలో, నాగారం గ్రామ బారస అధ్యక్షులు కేతిరెడ్డి శ్యామ్ రెడ్డి సూచనల మేరకు, చిన్న కార్పోలు గ్రామ మాజీ సర్పంచ్ కర్ర వెంకట్ రెడ్డి, చిన్న కొర్పోలు సొసైటీ డైరెక్టర్ కొయ్యాడి వెంకన్న, ఆధ్వర్యంలో బాధిత కుటుంబానికి 50 కేజీల బియ్యం పంపిణీ చేసిన . సొసైటీ డైరెక్టర్ కేతిరెడ్డి లక్ష్మీ శ్యామ్ రెడ్డి. మానవత్వం చాటుకుని కుటుంబానికి అన్నివిధాల అండగా ఉంటామని ధైర్యం. చెప్పడం జరిగింది.వారి ఆత్మకు శాంతి చేకూరాలని' కోరుకుంటున్నాము . వారి వెంట చిన్న కోర్పోలు గ్రామ పార్టీ అధ్యక్షులు తోగరు వెంకన్న, నాగారం గ్రామ బారాశ యూత్ అధ్యక్షులు వాసం సుధాకర్, భారస సీనియర్ నాయకులు పోనకంటి వెంకట్ నర్సు, దారపు మల్లేష్, పొనకంటి రమేష్, ఉంగ్రాథి మల్లేష్, కొరుగు లింగన్న, దేవరబోయిన యాకబ్రం, రామ లింగయ్య, కారొబార్ పిట్టల రాజు తదితరులు పాల్గొన్నారు....

## కేటీఆర్ ఆధ్వర్యంలో శేరిలింగంపల్లి ముఖ్య నాయుకుల విస్తృత స్తాయి సమావేశం

### -రాబోయే కార్పొరేషన్ ఎలక్షన్ లో టిఆర్ఎస్ పార్టీని గెలిపించుకుందాం



తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి, సిరిసిల్ల శాసనసభ్యులు, బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు ఆధ్వర్యంలో బిఆర్ఎస్ భవన్ లో జరిగిన శేరిలింగంపల్లి ముఖ్య నాయుకుల విస్తృత స్తాయి సమావేశానికి స్థానిక నాయకులు కార్యకర్తలతో కలిసి మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు పాల్గొన్నారు. కేటీఆర్ మాట్లాడుతూ మీ ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ ఏ పార్టీలో ఉన్నాడో చెప్పుకోలేని పరిస్థితిలో ఉన్నాడు మంత్రి శ్రీధర్ బాబు అతి తెలివి ప్రదర్శించి ఇద్దరు బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు కొట్లాడుకున్నారని మాకేం సంబంధం లేదని సీఎం రేవంత్ రెడ్డి ఏమో మా పార్టీ వాళ్ళ జోలికి వస్తే మా వాళ్ళు ఇంటికి వెళ్లి దాడి చేసిరని ఎమ్మెల్యే ఏమో హైకోర్టు తీర్పు వచ్చిన తర్వాత భయపడి పీఏసీ చైర్మన్ తీసుకొని నేను బిఆర్ఎస్ లోనే ఉన్నానని జరిగిన సీఎల్పీ మీటింగ్ లో వెళ్లి హాజరు అయ్యారని అన్నారు. తదుపరి శ్రీధర్ బాబు మాట్లాడుతూ ఆయన నియోజక వర్గమోలో సీఎల్పీ మీటింగ్ జరిగితే ముఖ్యమంత్రిని కలవడానికి వచ్చాడు అని, ఇష్టం వచ్చినట్టు మాట్లాడుతున్నారు ఇదంతా ప్రజలు గమనిస్తున్నారు రాబోయే రోజుల్లో శేరిలింగంపల్లి నియోజక వర్గం లోని డివిజన్ కమిటీలు అన్నీ కూడా వచ్చే మద్యంతర ఎమ్మెల్యే ఎలక్షన్స్ కానీ కార్పొరేషన్ ఎలక్షన్ లో గాని బిఆర్ఎస్ పార్టీని గెలిపించే విధంగా కార్యకర్తలు అందరూ సిద్ధంగా ఉండాలని కోరారు. మీరు ఎప్పుడు పిలిస్తే అప్పుడు వచ్చే విధంగా మాజీ మంత్రి మహేశ్వరం శాసనసభ్యులు సబితా ఇంద్రారెడ్డి కూకట్ పల్లి శాసనసభ్యులు మాధవరం కృష్ణారావు మేము అందరం మీకు అండగా ఉంటామని అన్నారు.

### నాగోల్ సుప్రజ హాస్పిటల్ ఆధ్వర్యంలో

## సుశ్రుత గ్రామీణ వైద్యులకు అవగాహన సదస్సు

**తరంగాలు, ఆలేరు ఆర్సీ:**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలోని జె ఏ ఎస్ ఫంక్షన్ హాల్ లో హైదరాబాద్ పరిధిలోని నాగోల్ దగ్గర ఉన్న సుప్రజ హాస్పిటల్ ఆధ్వర్యంలో సుశ్రుత గ్రామీణ వైద్యులకు అవగాహన సదస్సు నిర్వహించారు . ఈ అవగాహన సదస్సు కార్యక్రమానికి సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం మండల అధ్యక్షులు వంగ శ్రీనివాస్ అధ్యక్షత వహించారు . ఈ సందర్భంగా సుప్రజ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ శిగ విజయ్ కుమార్ మాట్లాడుతూ గ్రామాలల్లో నివసించే ప్రజలకు గ్రామీణ వైద్యులు సంజీవినితో సమానమని అన్నారు . ఏ చిన్న ఆపద వచ్చిన ముందుగా వచ్చేది మీరే ప్రథమ చికిత్స అందించేది కూడా మీరే అని అన్నారు . ప్రతి గ్రామీణ వైద్య సోదరునికి సుప్రజ హాస్పిటల్ అండగా ఉంటుందని మీకు ఎలాంటి సందేహాలు ఉన్న మా సుప్రజ హాస్పిటల్ వైద్యులను ఫోన్ ద్వారా అడిగి తెలుసుకోవొచ్చు అని అన్నారు . కరోన కష్ట కాలంలో



కూడా మీరు భయపడకుండా మిమ్ములను నమ్ముకున్న గ్రామ ప్రజలకు వైద్యం అందించిన మీ ధైర్యానికి అభినందిస్తున్న అని అన్నారు . సుప్రజ హాస్పిటల్ వైద్యులు మాట్లాడుతూ సీజనల్ వ్యాధుల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి సుశ్రుత గ్రామీణ వైద్యులకు అవగాహన కల్పించారు .అనంతరం సుప్రజ హాస్పిటల్ మేనేజర్ గాదే బోయిన నవీన్ ని శాల్వతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం మండల ప్రధాన కార్యదర్శి అంబటి రాజయ్య , సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు , మండల గౌరవ అధ్యక్షులు బి ఎల్ నారాయణ గౌడ్ , సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం జిల్లా కార్యవర్గ సభ్యులు సూదగాని లక్ష్మయ్య గౌడ్ , సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం మండల కోశాధికారి గడ్డం అశోక్ , సుశ్రుత గ్రామీణ వైద్యులు అంజిరెడ్డి , ఉపేందర్ , రవి కిరణ్ , ఎల్లారెడ్డి , మచ్చగిరి , శ్రీనివాస్ , అచ్చయ్య , దేవదాస్ , నరేందర్ , శ్యామ్ బాబు , నర్సింహా , లక్ష్మణ్ , మధు , రాజ్ కుమార్ , స్వామి , రాజు నాగరాజు , చందు , నరహరి , శ్రవణ్ కుమార్ , సుప్రజ హాస్పిటల్ అసిస్టెంట్ మేనేజర్లు లోడే కుమార స్వామి , వడ్లకొండ నరేష్ , సుప్రజ హాస్పిటల్ మేనేజర్ గాదేబోయిన నవీన్, తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన రీజనల్ కో ఆర్డినేటర్ ఆర్ సి ఓ కార్యాలయం మహబూబాబాద్ లోనే ఉంటుంది

**-ప్రజల ప్రయోజ దృశ్య సబ్ రీజినల్ కోఆర్డినేటర్ ( ఆర్ సి ఓ ) ఆఫీస్ ములుగు లో ఏర్పాటు చేస్తున్నాం**
**-తప్పుడు ప్రచారం పై స్పందించిన రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు డాక్టర్ దనసరి అనసూయ సీతక్క**

**తరంగాలు న్యూస్ మహబూబాబాద్**
ములుగు, మహబూబాబాద్ జిల్లాలతో పాటు రాష్ట్ర అభివృద్ధికి కృషి చేస్తా మహబూబాబాద్ జిల్లా లోని గిరిజన రీజనల్ కో ఆర్డినేటర్ ( ఆర్ సి ఓ)



కార్యాలయం ములుగుకు తరలిస్తున్నారు అని తప్పుడు ప్రచారాలు చేస్తున్నారు తప్పుడు ప్రచారాలు నమ్మద్దు ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా ములుగు లో సబ్ ఆర్ సి ఓ కార్యాలయం ఏర్పాటు చేస్తున్నాం సబ్ ఆర్ సి ఓ కార్యాలయం ఏర్పాటు తో ఇటు భూపాలపల్లిజిల్లా తో పాటు, ములుగు ప్రాంతాల ప్రజలకు ఉపయోగ పడుతుంది కొంత మంది వ్యక్తులు పని కట్టుకొని మహబూబాబాద్ నుండి ఆర్ సి ఓ కార్యాలయంను ములుగు తీసుకుపోతున్నారని తప్పుడు ప్రచారాలు చేస్తున్నారు ప్రజలెవ్వరు ఇది నమ్మవద్దు అభివృద్ధి దృష్టిలో పెట్టుకొని ప్రజలకు ప్రభుత్వ కార్యాలయాలు, అధికారులను అందుబాటులోకి తీసుకురావడం కోసం నా ప్రయత్నం ఉంటుంది అంతే తప్ప వేరే కాదని అభివృద్ధి విషయములో ములుగు జిల్లా నే కాకుండా మహబూబాబాద్ మరియు రాష్ట్ర అభివృద్ధిలో నేను పాలుపంచుకుంటానని మంత్రి వర్యులు సీతక్క అన్నారు.

## గ్రంథాలయ దీప్తి యువతలో విజ్ఞాన వికాసానికి దిక్సూచి

**-నేదునూరి కనకయ్య రాష్ట్ర అధ్యక్షులు తెలంగాణ ఎడ్యుకేషన్ ఫోరం**

**హైదరాబాద్ తరంగాలు**
జాతీయ సేవా పథకం తెలంగాణ శాఖ రాష్ట్రంలో గ్రంథాలయ దీప్తి పేరిట ప్రవేశపెట్టనున్న కార్యక్రమం యువతలో విజ్ఞాన వికాసానికి దిక్సూచి అని మానవ వనరుల అభివృద్ధికి దోహదపడే సమాచార విప్లవం అని తెలంగాణ ఎడ్యుకేషన్ ఫోరం' రాష్ట్ర అధ్యక్షులు 'నేదునూరి కనకయ్య అభివర్ణించారు. నేడు తెలంగాణ ఎడ్యుకేషన్ ఫోరం హైదరాబాద్‌లోని రాష్ట్ర కార్యాలయంలో ఎన్' ఎస్' ఎస్'ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా "సమాజ విజ్ఞాన వికాసంలో స్వచ్ఛంధ సంస్థల పాత్ర "అనే అంశంపై సమావేశం ఏర్పాటు చేయనైనది. సమావేశానికి అధ్యక్షత వహించిన తెలంగాణ ఎడ్యుకేషన్ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు నేదునూరి కనకయ్య మాట్లాడుతూ రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాల్లో 'ఇంజనీరింగ్ 'డిగ్రీ కళాశాలలోని ఎన్'ఎస్'ఎస్ వాలంటీర్ల ద్వారా ప్రభుత్వం గ్రంథాలయ ప్రాధాన్యతను తెలియజేస్తూవాటిఅభివృద్ధికి వినూత్న కార్యక్రమాన్ని రూపొందించడం యువతకు వరంలాంటిది. గ్రంథాలయాన్ని సంరక్షించు కుంటాం సేవలు అందిద్దాం అనే నినాదంతో పది లక్షల మంది ఎన్'ఎస్'ఎస్ వాలంటీర్లను గ్రంథాలయాల విశిష్టత ప్రాధాన్యత తెలిపేల వాటిని అన్ని విధాల బాగు చేసుకునేటువంటి కార్యక్రమాన్ని ఉద్యమంగా



నిర్వహిస్తామని హైదరాబాద్లోని అఫ్జల్ గంజ్ లోని 133 ఏళ్ల చరిత్ర వున్న స్టేట్ సెంట్రల్ లైబ్రరీలోమంగళ వారం ప్రారంభించడం నిరుద్యోగ యువతకు పోటీ పరీక్షలకు హాజరయ్యే పేద విద్యార్థులకు ప్రయోజనం కల్గించే చర్య అని గ్రంథాలయాల అభివృద్ధికి చేయూతనిచ్చే విధంగా రాష్ట్ర ఎన్'ఎస్ 'ఎస్ నోడల్ అధికారి' విద్యాశాఖ 'గవర్నర్ కార్యాలయం ముఖ్య కార్యదర్శి 'బుర్ర వెంకటేశం రూపొందించడం స్వాగతించదగిన అంశం అనితెలంగాణ ఎడ్యుకేషన్ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు నేదునూరి కనకయ్య హర్షం వ్యక్తం చేశారు.

ప్రముఖ జీవావరణ పర్యావరణ శాస్త్రవేత్త సి ' తిమ్మారెడ్డి మాట్లాడుతూ దేశ స్వాతంత్ర సమరంలో గ్రంథాలయాలు నిర్వహించిన పాత్రను స్ఫూర్తిగా తీసుకొని గ్రంథాలయాలను గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న విద్యార్థులకు అందుబాటులోకి తేవాలని అందుకు అవసరమైన సమగ్ర చర్యలు చేపట్టాలని అన్నారు. బుక్ డాక్టర్ పేరిట ప్రత్యేక కార్నర్ ను ఏర్పాటు చేయడం పోటీ పరీక్షల్లో తుది పరీక్షల్లోసిద్ధమయ్యే వారికి అందులోకి ప్రవేశం కల్పించడం. అందులో మౌలిక వసతులు ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. తెలంగాణ వినియోగదారుల మండలి రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏం .ప్రభాకర్ మాట్లాడుతూ స్టేట్ లైబ్రరీలు ప్రారంభించిన అనంతరం జిల్లా మండల గ్రంథాలయాలకు గ్రంథాలయ దీప్తి కార్యక్రమాన్ని విస్తరించనున్నట్లు ఆరు నెలలపాటు దీని నిర్వహించి నిర్వహించడానికి అవసరమైన నిధులను విద్యాశాఖ మంజూరు చేస్తున్నట్టు బుర్ర వెంకటేశం గారుపేర్కొనడం హర్షనీయం.అన్నారు. శాస్త్రవేత్తలు డాక్టర్' డి 'వి రావు' ఆనంద్ మాట్లాడుతూ యువతలో "లుక్కు కల్టర్ తగ్గించి బుక్ కల్చర్ పెంచటానికి గ్రంథాలయ దీప్తి కార్యక్రమంవిజ్ఞాన వికాసానికి జ్యోతిలాంటిదని అన్నారు.తీర్మానం డిజిటల్ మొబైల్ యుగంలో పోటీ పరీక్షల్లో పుస్తకాలు పట్టుకొని చదివిన వారే విజేతలు అవుతున్నారని మొబైల్ వద్దు పుస్తకమే ముద్దు అని యువతకు విజ్ఞప్తి చేస్తూ సమావేశం తీర్మానించింది. ఈ సమావేశంలో తెలంగాణ ఎడ్యుకేషన్ ఫోరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి 'డాక్టర్ సి' హెచ్ 'శ్రీనివాస్ 'ఉపాధ్యక్షులు బి 'సుధాకర్ 'తిరుమల్ 'కే 'రామచందర్ పరుశురాములు' మహేష్ డాక్టర్ 'ఏం' చారి 'శ్రీమతి సరోజ తదితరులు హాజరైనారు.

## అభివృద్ధికి మారుపేరు ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డికాంగ్రెస్

**-పార్టీ సీనియర్ నాయకులు భుజ్యా నాయక్**

**బాలానగర్తరంగాలు**
కేవలం ఎనిమిది నెలల పాలనలో జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి వందల కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేపడుతున్నారని బాలానగర్ మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, సింగిల్ విండో డైరెక్టర్ భుజ్యా నాయక్ కొనియాడారు. జడ్చర్ల నియోజకవర్గం లోని బాలానగర్, రాజాపూర్, నవాబుపేట, ఊరుకొండ పేట, మిడ్జిల్ తదితర మండలలకు అధిక ప్రాధాన్య ఇచ్చి అన్ని గ్రామాలను, తాండాలను అభివృద్ధి చేస్తున్నారని తెలిపారు. మండలంలకు ఇండోర్ స్టేడియం, ఆర్అర్బి పంచాయతీరాజ్ తదితర శాఖల ద్వారా రోడ్లు మంజూరు చేస్తున్నారని తెలిపారు. ఇతర మండలాల కంటే జడ్చర్ల నియోజకవర్గం లోని మండలాలను అభివృద్ధి చేసేందుకు ఎమ్మెల్యే కృత నిశ్చయంతో పాటు పడుతున్నారని కొనియాడారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు బోట్లను సైతం ఉచితంగా పంపిణీ చేసి తన మానవత్వాన్ని చాటుకుంటున్నారని వెల్లడించారు. ఇచ్చిన హామీ మేరకు అవసరమైన నిధులను తీసుకొచ్చి మండలాలను గ్రామాలను తండాలను అభివృద్ధి పథంలో తీసుకెళు న్నారని తెలిపారు. గత పదేళ్ల బీఆర్ఎస్ ప్రభుత్వంలో అన్ని రంగాలను నిర్వీర్యం చేశారని, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక పెద్ద ఎత్తున నిధులు కేటాయించి అభివృద్ధి పరుస్తున్నారని ఆయన తెలిపారు.



## ప్రజా సమస్యల పరిష్కారం కై అహర్నిశలు కృషి.

**-సీపీఎం తొర్రూరు పట్టణ కార్యదర్శి కొమ్మనబోయిన యాకయ్య.**



తొర్రూరు తరంగాలు

ప్రజా సమస్యల పరిష్కారానికి అహర్నిశలు కృషి చేస్తానని సిపిఎం తొర్రూరు పట్టణ కార్యదర్శి కొమ్మనబోయిన యాకయ్య అన్నారు. తొర్రూరు పట్టణ కేంద్రంలో గత రెండు రోజుల క్రితం ఆదివారం జరిగిన సిపిఎం పార్టీ పట్టణ మహాసభలో కొమ్మనబోయిన యాకయ్యను పట్టణ కార్యదర్శిగా సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు బొల్లం అశోక్, తొర్రూరు మండల కార్యదర్శి ఎండీ యాకూబ్, మండల కమిటీ పట్టణ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు మంగళవారం స్థానిక పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో కొమ్మనబోయిన యాకయ్య తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 8 సంవత్సరాలుగా గొర్రెలు మేకల పెంపకం దారుల సంఘం పార్టీలో క్రియాశీలకంగా పనిచేస్తున్న నన్ను గుర్తించి నాకు సీపీఎం పట్టణ కార్యదర్శిగా పదవి బాధ్యతలు అప్పజెప్పిన తొర్రూరు మండల కమిటీకి పట్టణ కమిటీకి జిల్లా కమిటీ సభ్యులు బొల్లం అశోక్, మండల కార్యదర్శి ఎండి యాకూబ్ లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తొర్రూరు పట్టణ కేంద్రంలో ప్రజా సమస్యల పరిష్కారానికి పట్టణ కేంద్రంలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు.

## టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ని సన్మానించిన..

**-భద్రాచలం నియోజకవర్గ టిపిసిసి సభ్యులు నల్లపు దుర్గాప్రసాద్**



చర్ల: తరంగాలు

హైదరాబాద్ లోని గాంధీభవన్ లో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నూతన టిపిసిసి అధ్యక్షులు గా నియమితులైన గౌరవనీయులు శ్రీ మహేష్ కుమార్ గౌడ్ గారిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి..భద్రాచల శ్రీ సీతారామచంద్ర స్వామి వారి జ్ఞాపికను మరియు లడ్డు ప్రసాదం అందజేసి సన్మానించిన... భద్రాచలం నియోజకవర్గ టిపిసిసి సభ్యులు నల్లపు దుర్గాప్రసాద్ వారితో పాటుగా...భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ చైర్మన్ డాక్టర్ రవికుమార్ ఇతర కాంగ్రెస్ నాయకులు..తిరుమల,బానోత్ వెంకటేష్,సందీప్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# నియోజకవర్గ అభివృద్ధి కోసం తపన
# ముందస్తు ప్రణాళికలతో కార్యాచరణ

**-నియోజకవర్గ అభివృద్దే నా ప్రథమ కర్తవ్యం**
**-ఎమ్మెల్యే కెపి.వివేకానంద్...**



కుత్బుల్లాపూర్ తరంగాలు

పేట్ బషీరాబాద్ లోని క్యాంప్ కార్యాలయంలో కుత్బుల్లాపూర్ జంట సర్కిళ్ల ఇంజనీరింగ్ విభాగం అధికారులతో కుత్బుల్లాపూర్, గాజులరామారం సర్కిళ్ల పరిధిలో 93 కోట్ల రూపాయలతో వివిధ అభివృద్ధి పనులపై సమీక్ష సమావేశం నిర్వహించడంతో పాటు 46 కోట్లతో చేపట్టనున్న పనులపై సమీక్ష సమావేశం నిర్వహించారు.

**-లింక్ రోడ్లతో ట్రాఫిక్ సమస్య పరిష్కారం....**

నగరంలో ట్రాఫిక్ రద్దీని పరిష్కరించడంలో భాగంగా నియోజకవర్గంలో చేపడుతున్న లింక్ రోడ్ల నిర్మాణ పనులలో భాగంగా భూదేవి హిల్స్ నుంచి లెనిన్ నగర్ , సూరారం జంక్షన్ నుంచి మెట్కానిగూడ మీద ఉషా ముల్లపూడి చౌరస్తా వరకు, స్కందానగర్ నుంచి రాజీవ్ గాంధీ నగర్ వరకు, ఫాక్స్ సాగర్ రోడ్డు, హెచ్ఆర్డిసిఎల్ తో సమన్వయం చేసుకుంటూ లింకు రోడ్డు పనులను చేపట్టి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలి.

**-చెరువుల సుందరీకరణ...**

చెరువుల సుందరీకరణలో భాగంగా పెద్ద చెరువు, పరికిచెరువు, ఫాక్స్ సాగర్, వెన్నెలగడ్డ చెరువులను అభివృద్ధి పరిచి హైదరాబాద్ నగరంలోనే కుత్బుల్లాపూర్ నియోజకవర్గన్ని పిక్నిక్ స్పాట్ లాగా తీర్చిదిద్దాలి.వైకుంఠ ధామాలను మోడ్రన్ గ్రేవ్ యార్డ్ గా తీర్చిదిద్ది ఉద్యానవనంలా తీర్చిదిద్దాలి...

వైకుంఠ ధామాలను మోడ్రన్ గ్రేవ్ యార్డ్ గా, ఉద్యానవనంలా మాదిరి తీర్చిదిద్దాలి. వైకుంఠ ధామాల అభివృద్ధిలో భాగంగా కళావతి నగర్, భగత్ సింగ్ నగర్, పద్మా నగర్ ఫేజ్ -2, అంబేద్కర్ నగర్, దేవేందర్ నగర్, చంద్రగిరి నగర్ ముస్లిం గ్రేవ్ యార్డ్, అయోధ్య నగర్ వైకుంఠ దామాలను మోడ్రన్ గ్రేవ్ యార్డ్ లుగా తీర్చిదిద్దడంతో పాటు నియోజకవర్గంలోని ప్రతిస్మశాన వాటికను అభివృద్ధి కై వ్యయ ప్రణాళికలు రూపొందించి అభివృద్ధి పనులు చేపట్టాలి.

**-వరద నీటి కాలువల నిర్మాణం చేపట్టాలి...**

వర్షాకాలంలో లోతట్టు ప్రాంతాలలో నీరు నిలవకుండా, నాలాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచడంతో పాటు వర్షపు నీరు నిల్వ ఉండకుండా కాలువల నిర్మాణం చేపట్టాలి.

**-క్రీడా మైదానాలను అందుబాటులో ఉంచాలి...యువతను ప్రోత్సహించాలి...**

యువత విద్యకే పరిమితం కాకుండా శారీరకంగా దృఢంగా ఉండేందుకు క్రీడాలు ఎంతగానో ఉపయోగపడతాయి. క్రీడాభివృద్ధిలో భాగంగా గాజులరామారం, ఎస్.ఆర్.నాయక్ నగర్, గోదావరి హోమ్స్ (బ్యాడ్మింటన్ కోర్ట్) గాయత్రి నగర్, ఆర్.కె. లేఅవుట్, మిథిలా నగర్ లలో (బాస్కెట్ బాల్, వాలీబాల్) లను నిర్మించడంతోపాటు వీలైనన్ని క్రీడా మైదానాలలో వాకింగ్ వాకింగ్ ట్రాక్ లను ఏర్పాటు చేయాలి.

**-పార్కుల సుందరీకరణతో మెరుగైన జీవన ప్రమాణం...**

నియోజకవర్గం లోని పార్కుల సుందరీకరణతో ఆహ్లాదకర వాతావరణాన్ని రూపొందించి ప్రజల జీవన ప్రమాణాలను పెంచాలి. ఇందులో భాగంగా పార్కులలో వాకింగ్ ట్రాకులు, ఓపెన్ జిమ్ముల నిర్మాణంతోపాటు పాత పార్కుల నిర్వహణకు చర్యలు చేపట్టండి.

**-జంక్షన్ల అభివృద్ధితో రహదారులకు ఆహ్లాదకరమైన రూపం...**

బాలానగర్ - నర్సాపూర్ ప్రధాన రహదారిలోని షాపూర్ నగర్ చౌరస్తా, సూరారం చౌరస్తా, కుత్బుల్లాపూర్ మున్సిపల్ కార్యాలయం వద్ద గల చౌరస్తాలతో పాటు గాజుల రామారం చౌరస్తా, జగద్గిరిగుట్ట లాస్ట్ బస్టాప్ చౌరస్తాలను అభివృద్ధి పరచాలి.

**బతుకమ్మ ఘాట్ ల నిర్మాణంతో మరింత ఘనంగా పూల పండుగ...**

మహిళలు అత్యంత వైభవోపేతంగా నిర్వహించే బతుకమ్మ పండుగలో భాగంగా బతుకమ్మ బండలో నిర్మించిన బతుకమ్మ ఘాట్ ప్రారంభానికి సిద్ధంగా ఉంది. ఇలాంటి బతుకమ్మ ఘాట్లను నియోజకవర్గం లోని నీ ప్రాంతాలలో వీలైనన్ని చోట్ల నిర్మించి మహిళా సోదరీమణులకు అందుబాటులో తీసుకురావాలి.

**-రహదారుల అభివృద్ధి... నియోజకవర్గ అభివృద్ధికి సూచిక...**

రోడ్ల అభివృద్ధికై ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలో జలమండలి శాఖ వారు పూర్తిచేసిన డ్రైనేజీ, తాగునీటి సరఫరా పైప్లైన్ రోడ్, రోడ్లను గమనించి వాటిని గుర్తించి తక్షణమే అక్కడ రోడ్డు నిర్మాణ పనులు చేపట్టాలని ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆ శాఖతో సమన్వయ పరుచుకుంటూ ముందుకు వెళ్లాలని, రోడ్ల అభివృద్ధితోనే నియోజకవర్గ అభివృద్ధి సూచిస్తుందని నియోజకవర్గంలోని ముఖ్య దారులైన జగద్గిరిగుట్ట - షాపూర్ నగర్ పైప్ లైన్ రోడ్డు విస్తరణను 80 ఫీట్లకు విస్తరించదాంతో పాటు రోడ్డులో 30 ఫీట్ల కల్వర్టు నిర్మాణానికై ప్రణాళికలు రూపొందించాలని, సుభాష్ నగర్ పైప్ లైన్ రోడ్డు, కుత్బుల్లాపూర్ గ్రామం రోడ్డు త్వరగా చేపట్టి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఎమ్మెల్యే అధికారులకు సూచించారు. ఈ సమీక్షా సమావేశంలో ఇంజనీరింగ్ శాఖ అధికారులు ఈఈలు లక్ష్మీ గణేష్, కిష్టప్ప, డిఈ రూపాదేవి, పాపమ్మ, శిరీష, ఏఈలు మల్లారెడ్డి, కల్యాణ్, తిరుపతి, స్వాతి, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రతా నియమాలు పాటించాలి

**-జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**







మెదక్ జిల్లా తరంగాలు

మెదక్ జిల్లాలోని మంగళవారం సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ సంబంధిత ఆర్ అండ్ బి, నేషనల్ హైవే ,మున్సిపాలిటీ, టౌన్ ప్లానింగ్, పోలీస్, రవాణా సంబంధిత శాఖలతో.జిల్లా స్థాయి రోడ్డు భద్రత సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ద్విచక్ర వాహనాలు మరియు లైట్ మోటార్ వెహికిల్స్ మూలంగా హెచ్చు సంఖ్యలో రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నందున, ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ వాడకం, ఫోర్ వీలర్స్ కు సీట్ బెల్ట్ వినియోగం తప్పనిసరి అన్నారు. సంబంధిత అధికారులు ప్రమాద నివారణ చర్యలను వెంటనే చేపట్టాలని కలక్టర్ సూచించారు. అదేవిధంగా జిల్లాలో గుర్తించిన బ్లాక్ స్పాట్ వద్ద ప్రమాద హెచ్చరికలను వాహనదారులకు కనబడే విధంగా ఏర్పాటు చేయాలని అన్నారు.రోడ్డు ప్రమాదాలలో గాయపడిన వారికి తక్షణ వైద్యం కోసం 108 సేవలు అందుబాటులో ఉంచాలని, చెప్పారు. జిల్లాలో గత సంవత్సర ప్రమాదాలు ఈ సంవత్సరం జరిగిన ప్రమాదాలు భేరీజు వేసుకొని ప్రమాదాల నివారణకు చేపట్టిన చేపట్టాల్సిన అంశాలను కులానిసకంగా పరిశీలించి తద్వారా నివారణ మార్గాలపై సంబంధిత అధికారుల సమన్వయంతోచర్యలు తీసుకోవచ్చు అన్నారు.జిల్లా ఎస్పీ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణ పై జిల్లా పోలీసు యంత్రాంగం నిరంతరం సంబంధిత అధికారుల సమన్వయంతో పనిచేస్తుందని ప్రమాదాలపై వాహనదారులకు తగు సూచనలు చేస్తూ వాహన తనిఖీలు నిర్వహించి ఫైన్ వేయడం జరుగుతుంది. తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి(ఈ.ఈ) సర్దార్ సింగ్, నేషనల్ హైవే పిడి మాధవి,టౌన్ ప్లానింగ్ అధికారి భూపతి, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు అందజేసేందుకు అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలి.

**-అధికారులు క్షేత్రస్థాయి పర్యటనలు చేపట్టాలి**
**-మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**






మెదక్ జిలాతరంగాలు

మెదక్ జిల్లాలోని ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రజలకు అందజేయాలంటే అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులు ఆదేశించారు.మంగళవారం సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు తో కలిసి అన్ని శాఖల జిల్లా అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా సమర్థవంతమైన పాలన లక్ష్యంగా ముందుకు పోతున్నామని ఇందుకుగాను అన్ని శాఖల అధికారులు సమన్వయం చాలా అవసరమని చెప్పారు అత్యవసర పరిస్థితుల్లో అధికారులు సెలవు పై వెళ్ళినప్పుడు తప్పనిసరిగా జిల్లా కలెక్టర్ గారి అనుమతి తీసుకోవాలన్నారు 26వ తారీఖున ఇన్చార్జి మంత్రివర్యులు సమావేశం ఉన్నందున అభివృద్ధి సంక్షేమ పథకాల సమగ్ర సమాచారాన్ని తయారు చేసుకుని వివరించాలన్నారు మండల ప్రత్యేక అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటన చేపట్టాలన్నారు అమ్మ ఆదర్శ పాఠశాలల పరిశీలన చేసి నివేదికల సమర్పించాలన్నారు సివిల్ రైట్స్ డే , ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టం అమలు అన్ని గ్రామపంచాయతీలో అవగాహన కల్పించాలన్నారు జిల్లాలో కుల బహిష్కరణలు జరగకుండా చర్యలు చేపట్టాలన్నారు కలెక్టరేట్ కార్యాలయంలో అన్ని శాఖల లో సీసీటీవీ కెమెరాల అమర్చాలని చెప్పారు. ఈ ఆఫీస్ ద్వారా చేపట్టే ప్రతి ఫైలు ఎప్పటికీ భద్రంగా ఉంటుందని మాన్యువల్ ఫైల్స్ ఇకనుండి చూడడం జరగదని అన్నారు జిల్లాను టూరిజం స్పాట్ గా రూపొందించే విధంగా టూరిజం ప్రాంతాలను గుర్తించి లిస్టు రూపొందించి డాక్యుమెంటేషన్ రూపంలో భద్రపరిచేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు జిల్లా కలెక్టర్ ఈ సందర్భంగా అధికారులకు తగు సూచనలు చేశారు ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు సంబంధిత అన్ని శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు

## కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి చొరవతో రోడ్డు ప్రారంభం

కుత్బుల్లాపూర్ తరంగాలు

చింతల్ 128 డివిజన్ లోని భగత్ సింగ్ నగర్ లో సీసీ రోడ్ పూర్తిగా పాడువటంతో బస్తి వాసులు తీవ్ర ఇబ్బంది అవుతుండడంతో బస్తి వాసులు నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ని గత నెల సంప్రదించగా వారి సమ్యసపై స్పందించి. ఇంచార్జి మంత్రి శ్రీధర్ బాబు స్పెషల్ ఫండ్స్ ద్వారా సిసి రోడ్ నిర్మాణానికి 28 లక్షలు మంజూరు చేయించి ప్రారంభించిన నియోజకవర్గ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి అనంతరం బస్తి వాసులు శాలువాతో సత్కరించి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు పండరి రావు, బల్ రెడ్డి, నాగా రాజు, సిద్దనోళ్ల సంజీవ్ రెడ్డి, శివ మరియు మహిళ నాయకురాలు అంజలి యాదవ్, రజిని తదితరులు పాల్గొన్నారు.



## సిటీ స్టైల్ జిమ్ క్రీడాకారుడు మోడెం వంశీకి,30, వేల రూ లు ఆర్థిక సహాయం అందించిన వసుధ ఫౌండేషన్ చైర్మన్..

### -భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్..



**భద్రాచలం: తరంగాలు**

భద్రాచలం సిటీ స్టైల్ జిమ్ కు చెందిన మోడెం వంశీ అనే పవర్ లిఫ్టింగ్ క్రీడాకారుడు, ఇటీవల యూరప్ ఖండంలోని మాల్టా దేశంలో జరిగిన అంతర్జాతీయ స్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీలలో ఇండియాకు బంగారు పతకాన్ని సాధించడం జరిగింది. కాగా అక్టోబర్ 4 నుంచి 13 వరకు సౌత్ ఆఫ్రికా లోని సన్ సిటీలో జరిగే కామన్వెల్త్ పవర్ లిఫ్టింగ్ పోటీలకు ఎంపిక ఇవ్వడం జరిగింది. ఈ పోటీలకు రానుపోను ఖర్చులకు గాను 1,60,000 రూపాయలు పవర్ లిఫ్టింగ్ ఆఫ్ ఇండియా వారికి చెల్లించవలసి ఉండగా రాష్ట్ర స్పోర్ట్స్ చైర్మన్ శివ సేనా రెడ్డి చొరవతో, పట్నం అనుషా రెడ్డీ ఒక లక్ష ఆర్థిక సాయం అందించడం జరిగింది. మిగతా 60 వేల రూపాయలు అవసరం ఉండగా, ఎటపాకలో మేడ్వాయి కు చెందిన రామకృష్ణ రాజు ద్వారా వసుధ ఫౌండేషన్ వారికి,వ్రాత పూర్వకంగా అసోసియేషన్ సభ్యులు తెలియపరచడం జరిగింది.ఇంతకుముందు వసుధ ఫౌండేషన్ ద్వారా క్రీడాకారులకు సహాయం చేయటం అనేది లేకపోయినా కానీ, మోడెం వంశీ యొక్క ప్రతభ గురించి రామకృష్ణ రాజు అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ శివరామకృష్ణప్రసాద్ ప్రత్యేక చొరవ తీసుకుని వసుధ ఫౌండేషన్ చైర్మన్ మంతెన వెంకటరమరాజు గారి దృష్టికి తీసుకుని రావడం జరిగింది. ఈ రోజు వసుధ ఫౌండేషన్ చైర్మన్ మంతెన వెంకటరామరాజు గారు సిటీ స్టైల్ జిమ్ క్రీడాకారుడు మోడెం వంశీకి 30 వేల రూపాయల ను హైదరాబాద్ వారి కార్యాలయం లో అందించడం జరిగింది. ఈ చెక్కును అందించినందుకు గాను, ఎటపాక రామకృష్ణ రాజు ని, వసుధ ఫౌండేషన్ చైర్మన్ మంతెన వెంకటరమరాజు ని, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ సభ్యులు కృతజ్ఞతలు తెలపడం జరిగింది.

# భద్రాచలం సమస్యలపై మరో పోరాటం తప్పదు... సిద్దులు.

-ఐదు గ్రామపంచాయతీలను తెలంగాణలో కలపాల్సిందే.
-ప్రభుత్వ భూముల పరిరక్షణకై భద్రాచలంలో కూడా హైడ్రాను అమలు చేయాలి.
-ఏజెన్సీ ప్రాంత గిరిజనులు మోసపోతున్నారు
-పోలవరం నిర్వాసితులకు మెరుగైన ప్యాకేజీని అందించాలి.
-భద్రాచలం నియోజకవర్గం కోఆర్డినేటర్ లుగా పూనెం ప్రదీప్ కుమార్, ఆర్ రామారావు ల నియామకం.
-టీజేఎస్ మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోపగాని శంకర రావు.



**భద్రాచలం: తరంగాలు**

భద్రాచలం నియోజకవర్గం లో ఎన్నో సమస్యలు అపరిష్కృతంగా ఉన్నాయని, వాటిని పరిష్కరించేందుకు ఎమ్మెల్సీ, ప్రొఫెసర్ కోదండరాం నేతృత్వంలో టిజెఎస్ పార్టీ ఆధ్వర్యంలో భవిష్యత్తు పోరాటాలు నిర్వహించనున్నట్లు టి జె ఎస్ పార్టీ మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోపగాని శంకర్రావు తెలిపారు. మంగళవారం సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా భద్రాచలం విచ్చేసిన ఆయన తొలి, మలి దశ తెలంగాణ ఉద్యమ నాయకులు తిప్పన సిద్దులు నివాసంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ ఆంధ్రాలో విలీనమైన ఐదు గ్రామపంచాయతీలను తెలంగాణలో కలపాల్సిందేనని స్పష్టం చేశారు. ఐదు గ్రామ పంచాయతీల తోనే భద్రాచలం అభివృద్ధి ముడిపడి ఉందని అన్నారు. ఈ విషయంపై ఇరు తెలుగు రాష్ట్ర ముఖ్య మంత్రులు అంగీకారానికి రావాలని ఆయన కోరారు. గ్రామ పంచాయతీల విలీనం ద్వారా భద్రాచలం శ్రీ సీతారామచంద్ర స్వామి వారి దేవస్థానం భూములు తిరిగి తెలంగాణలో కలపడం వలన ఆలయ అభివృద్ధికి మరింత దోహదపడుతుందని ఆయన ఆకాంక్షించారు. భద్రాచలం నుండి పర్ణశాల వెళ్లాలంటే రెండుసార్లు ఆంధ్ర సరిహద్దులను దాటాల్సి ఉంటుందని దీంతో సరే హద్దు సమస్యలు తలెత్తుతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. భద్రాచల పట్టణంలో చెరువులు, ప్రభుత్వ స్థలాలు కబ్జా కు గురయ్యాయని, హైదరాబాద్ తరహాలోనే భద్రాచలంలో కూడా హైడ్రాను పటిష్టంగా అమలు అమలు చేసి ప్రభుత్వ స్థలాలను కాపాడాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ఏజెన్సీ ప్రాంతమైన భద్రాచలంలో 1/70, పిసా, వాల్టా చట్టాలను అధికారులు అమలు చేయడం లేదని విమర్శించారు. అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకొని, ఏజెన్సీ ఏరియాలో గిరిజన చట్టాలను పకడ్బందీగా అమలు చేస్తూనే వారి హక్కుల పరిరక్షణకై ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలన్నారు. పోలవరం నిర్మాణంతో ఆదివాసీలు తమ ఉనికిని కోల్పోతున్నారని అడవితో మమేకమైన వారి జీవనం ప్రశ్నార్థకమైందని ఆయన అన్నారు. పోలవరం నిర్వాసితులకు మెరుగైన ప్యాకేజీని అందించాలని డిమాండ్ చేశారు. గిరిజనులు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు ఏర్పాటుచేసిన ఇసుక రీచ్ లను గిరిజనేతరులు బినామీ పేర్లతో చేజిక్కించుకొని గిరిజన చట్టాలను తుంగలో తొక్కిఇష్టానుసారంగా ఇసుక దోపిడీకి పాల్పడుతున్నారని, వీరి చేతిలో అమాయకులైన ఆదివాసీలు మోసపోతున్నారని తెలిపారు. గత ప్రభుత్వం హయాంలో ఇసుక దోపిడి భారీగా జరిగిందని విమర్శించారు. ఏజెన్సీ ప్రాంతంలో గిరిజన చట్టాలను పటిష్టంగా అమలుపరచాల్సిన బాధ్యత అధికారులపై ఉందని అన్నారు. జగన్నాధపురం నుండి భద్రాచలం వరకు సింగిల్ రోడ్డు గా ఉన్న రహదారిని జాతీయ రహదారిగా మార్చి అంతర్రాష్ట్ర సరిహద్దులకు మెరుగైన రవాణా సదుపాయాన్ని ఏర్పాటు చేయాలని ఆయన కోరారు. లేనిపక్షంలో టీజేఎస్ ఆధ్వర్యంలో భవిష్యత్తు పోరాటాలను నిర్వహించనున్నట్లు వివరించారు. అనంతరం టీఎస్ భద్రాచలం నియోజకవర్గం కో ఆర్డినేటర్లుగా పూనెం ప్రదీప్ కుమార్, ఆర్ రామారావును నియమించి టీజేఎస్ సభ్యత్వ పుస్తకాలను అందజేశారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు దేవదానం, ఖమ్మం నియోజకవర్గం ఇంచార్జ్ బెల్లంకొండ నాగేశ్వరరావు, పినపాక నియోజకవర్గం ఇన్ ఛార్జ్ మూల నాగిరెడ్డి, టీజెఎస్ రాష్ట్ర నాయకులు నబి సాహెబ్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# నాడు గప్పాలు నేడు గొప్పలు నమ్మిన రైతన్నలకు నామాలు

-గంగవరం రామకృష్ణారెడ్డి



**తరంగాలు వనపర్తి జిల్లా:**

గత బిఆర్ఎస్ ప్రభుత్వ విధానాలను తూచ తప్పకుండా కాఫీ కొడుతున్నరని ప్రతి విషయంలో కెసిఆర్ ప్రభుత్వాన్ని అనుసరించి కాంగ్రెస్ ప్రభుత్వం పాలన చేస్తుందని కాంటెస్ట్ ఎమ్మెల్యే గంగవరం రామకృష్ణారెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. మాటిమాటికి ప్రజాప్రతినిధులు, ఎమ్మెల్యేలు, మంత్రులు, బి ఆర్ ఎస్ ప్రభుత్వ విధానంలో న్యాయం జరిగిందా కె సి ఆర్ లక్ష రూపాయల రుణమాఫీ పూర్తి చేశాడా? అని రైతులను ప్రజలను తిరిగి ప్రశ్నిస్తున్నారు? కెసిఆర్ పాలన నచ్చకే మీకు ఓటు వేశారు అన్నది మర్చిపోయి మాట్లాడుతున్నారని ఆయన అన్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ప్రజల సమస్యలపై మాట్లాడితే ఆ సమస్యలను పరిష్కరించే మార్గాలను వెతకాలి కానీ ఎదురు దాడి చేయడం అధికారంలో ఉన్నప్పుడు సంస్కారవంతంగా ఉండదని ఆయన అన్నారు రుణమాఫీ విషయంలో కాంగ్రెస్ నాయకులు నాడు ఏకకాలంలో రుణమాఫీ, వంద రోజుల్లో రుణమాఫీ, రైతుల ప్రభుత్వం, ఆంక్షలు లేని రుణమాఫీ ఇలా ఎన్నో ఊకదంపుడు ఉపన్యాసాలతో ఊదరగొట్టి నైతిక విలువలను మరచి అధికారంలోకి వచ్చి అర సంవత్సరం పూర్తయిన కుంటిసాకులతో కాలయాపన చేస్తుందని ఇప్పటికైనా పరిష్కార మార్గాలను అన్వేషించి ఒక నియమ నిబద్ధతతో పరిపాలన చేయాలని, కక్ష సాధింపు చర్యలుమని మీ వ్యక్తిగత కొమ్ములాటలతో ప్రజలకు రైతులకు అధికారులకు ఇబ్బంది లేకుండా పాలన చేయాలని లేకుంటే ప్రజల ఆగ్రహానికి గురవుతారని ఆయన అన్నారు. ఇప్పటికైనా ఎదురు దాడులు మానుకొని ప్రజా పాలన చేయాలని,చేస్తారని ఆశిస్తున్నట్లు ఆయన అన్నారు.

## కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో సీసీ రోడ్ ప్రారంభం



**కుత్బుల్లాపూర్, తరంగాలు**

– కుత్బుల్లాపూర్ నియోజకవర్గం చింతల్ 128 డివిజన్ లోని భగత్ సింగ్ నగర్ లో సీసీ రోడ్ పూర్తిగా పాడవడంతో బస్తి వాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ సమస్యను పరిష్కరించేందుకు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి చొరవ చూపారు. గత నెలలో బస్తి వాసులు హన్మంత్ రెడ్డిని సంప్రదించగా ఆయన మంత్రివర్యులు శ్రీధర్ బాబు స్పెషల్ ఫండ్స్ ద్వారా సీసీ రోడ్ నిర్మాణానికి 28 లక్షలు మంజూరు చేయించారు. సీసీ రోడ్ నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా బస్తి వాసులు హన్మంత్ రెడ్డి గారిని శాలువాతో సత్కరించి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు పండరి రావు, బల్ రెడ్డి, నాగా రాజు, సిద్దనోళ్ల సంజీవ్ రెడ్డి, శివ మరియు మహిళ నాయకురాలు అంజలి యాదవ్, రజిని తదితరులు పాల్గొన్నారు.

# రంగారెడ్డి జిల్లా అడిషనల్ కలెక్టర్ ప్రతిమ సింగ్కి వినతి పత్రం

-అందజేస్తున్న బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాఘవేందర్




**కడ్తాల్ తరంగాలు**

కడ్తాల్ పట్టణ కేంద్రములో శ్రీశైలం హైవే జాతీయ రహదారిపై తలకొండపల్లి చౌరస్తాలో నాణ్యత లోపించి గొయ్యి పడి 3 నెలలు గడుస్తున్న సంబంధిత అధికారులు ప్రజా ప్రతి నిధులు ఎవ్వరు పట్టించు కోవడం లేదని వాహన దారుల రాక పోకలకు అంతరాయం కలగడంతో పాటుగా తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి గతంలో అదే స్థానంలో ప్రమాదాలు జరిగి కొంత మంది ప్రాణాలు కోల్పోయారు పక్కనే గిరిజన పాఠశాల వసతి గృహం ఉన్నది ప్రతి నిత్యం పరిసర ప్రాంతాల ప్రజలు వేల మంది రాక పోకలు జరుగుతున్నాయి అలాగే శ్రీశైలం జాతీయ రహాధారిపై ఆల్మాస్ పల్లి చౌరస్తాలో గత 2సంవత్సరాలుగా పెద్ద గోయి పడి ఎన్నో అనర్థాలకు దారితీస్తున్న ఎన్నో సార్లు వినతి పత్రాలు ఇచ్చిన తెలియ జేసిన సంబంధిత అధికారులు స్థానిక ప్రజా ప్రతి నిధులు ఎవ్వరు పటించుకోలేదని అక్కడ కూడా ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నది కాబట్టి భవిష్యత్తులో ఇబ్బందులు జరగకుండా సంబంధిత విషయంపై విచారణ చేసి సమస్యలను పరిష్కరించగలరని రంగారెడ్డి జిల్లా అడిషనల్ కలెక్టర్ ప్రతిమ సింగ్ గారిని కలిసి వినతి పత్రం అందజేశారు ఈ కార్యక్రమంలో తెలంగాణ యువజన సంఘాల ఐక్య వేదిక అధ్యక్షులు బి సి సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎర్రోళ్ల రాఘవేందర్ , వివేకా నంద యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు సిలివేరు మాధవులు , క్యామ మహేష్ , కావలి కుమార్ , మల్లేష్ నాయక్ , యువజన సంఘాల నాయకులు వివిధ ప్రజా సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు

## ఏడుపాయల దుర్గ భవాని అమ్మవారిని దర్శించుకున్న శంభీపూర్ కృష్ణ

**కుత్బుల్లాపూర్, తరంగాలు** – కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బీఆర్ఎస్ నేత శంభీపూర్ కృష్ణ మెదక్ నియోజకవర్గం నాగ్సాన్ పల్లి లోని ఏడుపాయల వన దుర్గ భవాని అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బౌరంపేట్ ప్యాక్స్ చైర్మన్ మిద్దెల బాల్ రెడ్డి, సీనియర్ నాయకులు విష్ణువర్ధన్ రెడ్డి, ప్యాక్స్ డైరెక్టర్లు జీతయ్య, భీమ్ రెడ్డి, సత్తిరెడ్డి, మహిపాల్ వార్డు ప్రెసిడెంట్ శ్రీధర్, నాయకులు శ్రీశైలం యాదవ్, మల్లేష్ మరియు ఇతరులు పాల్గొన్నారు.



## మహిళా సాధికారతే ప్రభుత్వ లక్ష్యం

- కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గొంగళ్ళ హరినాథ్ రెడ్డి

**షాద్ నగర్, తరంగాలు**

మహిళా సాధికారతే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గొంగళ్ళ హరినాథ్ రెడ్డి అన్నారు. మంగళవారం కొత్తూరు మండలంలోని కొడిచెర్లలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో లబ్ధిదారులకు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గొంగళ్ళ హరినాథ్ రెడ్డి ధృవపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పేదల పాలిట కాంగ్రెస్ ప్రభుత్వం ఓ గొప్ప అభయహస్తమని, ప్రజా పాలనలో పేద ప్రజల సంక్షేమం కోసం నిరంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారంటూ అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ విలేజ్ ప్రెసిడెంట్ మల్లికార్జున్ రెడ్డి, మాజీ సర్పంచ్ బాల్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ యాదయ్య, యూత్ ప్రెసిడెంట్ చందు రెడ్డి, మైపాల్ రెడ్డి, కృష్ణ, నవీన్, శ్రీధర్, మల్లయ్య, నరేందర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# బిజినెస్

## జియో సరికొత్త ప్లాన్..


### -98 రోజుల వ్యాలిడిటీతో అన్‌లిమిటెడ్ 5జీ డాటా




దేశీయ టెలికం దిగ్గజం రిలయన్స్ జియో సరికొత్త ప్లాన్‌ను అందుబాటులోకి తీసుకొచ్చింది. 98 రోజుల వ్యాలిడిటీతో అన్‌లిమిటెడ్ 5జీ డాటా, కాలింగ్‌తో కూడిన రూ.999 ప్లాన్‌ను ప్రవేశపెట్టింది. దీర్ఘకాలికంగా డాటా, కాలింగ్‌ను కోరుకుంటున్న వారిని దృష్టిలో పెట్టుకొని ఈ నయా ప్లాన్‌ను తీసుకొచ్చింది సంస్థ. ఈ ప్లాన్ ప్రీపెయిడ్, పోస్ట్‌పెయిడ్ కస్టమర్లు వర్తించనున్నది. దీంతోపాటు రోజుకు 100 ఎస్ఎంఎస్, దేశవ్యాప్తంగా రోమింగ్ ఫ్రీ, జియో క్లౌడ్, జియో సినిమా, జియో టీవీలను ఉచితంగా అందిస్తున్నది.

## ఓపెన్ ఏఐ ఎక్స్ ఖాతా హ్యాక్..

### క్రిప్టో కరెన్సీ ప్రకటన దర్శనం



'చాట్ జీపీటీ' సృష్టికర్త ఓపెన్ ఏఐ సంస్థ ప్రస్తుతం హ్యాకర్ల సంబంధిత సమస్యలను ఎదుర్కొంటోంది. తాజాగా ఆ సంస్థకు చెందిన ఒక ఎక్స్ ఖాతా హ్యాక్‌కు గురైంది. అందులో హ్యాకర్లు క్రిప్టో కరెన్సీ ప్రకటన పోస్టు చేశారు. ఆ క్రిప్టో టోకెన్లు ఓపెన్ ఏఐకి చెందినవిగా పేర్కొన్నారు. ఎక్స్ ఖాతా హ్యాక్ గురించి సంస్థ అధికారికంగా ప్రకటించింది. ఏ అనే ఖాతా సోమవారం ఉదయం హ్యాక్‌కు గురైనట్లు తమ సంస్థ గమనించిందని తెలిపింది. ఆ ఖాతా నుంచి సాయంత్రం 7 గంటల సమయంలో ఈ పోస్టులు వచ్చినట్లు వెల్లడించింది. ఇవి న్యూయార్క్ సహా కొన్నిచోట్ల కనిపిస్తున్నట్లు పేర్కొంది. దీనిపై దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడించింది.కాగా, సంస్థలో కీలక ఉద్యోగి అయిన జేసన్ వీ ఎక్స్ ఖాతా కూడా ఆదివారం హ్యాక్‌కు గురైంది. ఆ ఖాతాను హ్యాక్ చేసిన హ్యాకర్లు క్రిప్టో పోస్టులు పెట్టారు. అంతేకాదు, ఈ ఏడాది జూన్‌లో ఓపెన్ ఏఐ చీఫ్ సైంటిస్ట్ జాకబ్ పచోకీ ఖాతా కూడా హ్యాక్ అయ్యింది. గత ఏడాది జూన్‌లో కంపెనీ చీఫ్ టెక్నాలజీ ఆఫీసర్ మారియా మురాటీస్ ఖాతా తాత్కాలికంగా గుర్తుతెలియని వ్యక్తులు ఉపయోగించారు.

# మార్కెట్లోకి టాటా నెక్సాన్ ఐసీఎన్జీ..

## రూ.8.99 లక్షల నుంచి షురూ..!




కార్ల మార్కెట్లో తన వాటా పెంచుకునేందుకు టాటా మోటార్స్ ప్రయత్నిస్తోంది. అందులో భాగంగా తన పాపులర్ సబ్ కంపాక్ట్ ఎస్‌యూవీ నెక్సాన్ కారును ఐసీఎన్జీ వేరియంట్లో ఆవిష్కరించింది. దీని ధర రూ.8.99 లక్షల (ఎక్స్ షోరూమ్)తో ప్రారంభం అవుతుంది.ఈవీ వర్షన్, డార్క్ వేరియంట్లతోపాటు సీఎన్జీ వేరియంట్ నెక్సాన్ కారులో పలు అప్ డేట్స్ తీసుకొచ్చినట్లు తెలిపింది. లాంగ్ రేంజ్ తో టాటా నెక్సాన్‌లో అప్ డేట్స్, డార్క్ వేరియంట్ కొనసాగింపుగా రెడ్ డార్క్ ఎడిషన్ ఆవిష్కరించినట్లు టాటా మోటార్స్ వెల్లడించింది. టాటా నెక్సాన్ ఐసీఎన్జీ వేరియంట్ 1.2 లీటర్ల పెట్రోల్ ఇంజిన్ కలిగి ఉంటుంది. గరిష్టంగా 100 హెచ్పీ, 170 ఎన్ఎం టార్క్ వెలువరిస్తుంది. 6-స్పీడ్ మాన్యువల్ ట్రాన్స్ మిషన్ ఆప్షన్ కలిగి ఉంటది. కిలో సీఎన్జీపై 24 కి.మీ మైలేజీ ఇస్తుంది. ద్యుయల్ సిలిండర్ టెక్నాలజీతో వస్తున్న టాటా నెక్సాన్ ఐసీఎన్జీ కారులో 321 లీటర్ల బూట్ స్పేస్ ఉంటది. సేఫ్టీ కోసం సిక్స్ ఎయిర్ బ్యాగ్స్, ఈఎస్పీ ప్రామాణికంగా వస్తున్నాయి. లార్జ్ పనోరమిక్ సన్ రూఫ్, 10.25 అంగుళాల ఇన్‌స్ట్రుమెంట్ క్లస్టర్ విత్ నేవిగేషన్ డిస్ ప్లే ఉంటుంది. ఎనిమిది వేరియంట్లలో ఈ కారు వస్తుంది. సఫారీ, హారియర్ కార్ల మాదిరిగా టాటా నెక్సాన్ 2024 రెడ్ డార్క్ ఎడిషన్ కారు వచ్చింది. ఈవీ టాటా నెక్సాన్ ఈవీ కారు 45 కిలోవాట్ల బ్యాటరీ ప్యాక్ కలిగి ఉంటుంది. సింగిల్ చార్జింగ్ తో 489 కి.మీ ప్రయాణిస్తుందని టాటా మోటార్స్ చెబుతున్నా.. రియల్ వరల్డ్ రేంజ్ 350-370 కి.మీ దూరం ప్రయాణిస్తుంది. దీని ధర రూ.13.99 లక్షలు (ఎక్స్ షోరూమ్) పలుకుతుంది.

## రూ.10 వేల లోపు ధరకే టెక్నో పాప్ 9 5జీ.. ఇవీ స్పెషిఫికేషన్స్..!



ప్రముఖ స్మార్ట్ ఫోన్ల తయారీ సంస్థ టెక్నో తన టెక్నో పాప్ 9 5జీ ( ఫోన్‌ను మంగళవారం మార్కెట్లో ఆవిష్కరించింది. ఎన్ఎఫ్‌సీ మద్దతుతో 48-మెగా పిక్సెల్ రేర్ కెమెరాతో వస్తున్న బడ్జెట్ ఫ్రెండ్లీ స్మార్ట్ ఫోన్ ఇది. ఒక్టాకోర్ మీడియాటెక్ డైమెన్సిటీ 6300 ఎస్వోసీ ప్రాసెసర్ కలిగి ఉంటుంది. రూ.499 టోకెన్ సొమ్ముతో ప్రీ-బుకింగ్స్ ప్రారంభం అయ్యాయి. మిగతా బ్యాలెన్స్ ఫోన్ కొనుగోలు సమయంలో చెల్లించొచ్చు. అక్టోబర్ ఏడో తేదీ నుంచి ఫస్ట్ సేల్ మొదలవుతుంది. టెక్నో పాప్ 9 5జీ ఫోన్ 4 జీబీ ర్యామ్ విత్ 64 జీబీ స్టోరేజీ వేరియంట్ రూ.9,499, 4జీబీ ర్యామ్ విత్ 128 జీబీ స్టోరేజీ వేరియంట్ రూ.9,999లకు లభిస్తాయి.అరోరా క్లౌడ్, అజూర్ స్కై, మిడ్ నైట్ షాడో కలర్ ఆప్షన్లలో లభిస్తుంది. 120 హెర్ట్జ్ రీఫ్రెష్ రేటుతోపాటు అన్ స్పెసిఫైడ్ ఎల్‌సీడీ స్క్రీన్ కలిగి ఉంటుంది. మీడియాటెక్ డైమెన్సిటీ 6300 ఎస్వోసీ ప్రాసెసర్ తో పని చేస్తుంది. 48 మెగా పిక్సెల్ సోనీ ఐఎంఎక్స్582 రేర్ కెమెరా సెన్సర్ విత్ ఎల్ఈడీ ఫ్లాష్, సెల్ఫీలూ వీడియో కాల్స్ కోసం 8-మెగా పిక్సెల్ సెన్సర్ కెమెరా, డోల్బీ ఆట్మోస్ తోపాటు ద్యుయల్ స్పీకర్లు ఉంటాయి. 18వాట్ల వైర్డ్ చార్జింగ్ మద్దతుతో 5000 ఎంఏహెచ్ కెపాసిటీ గల బ్యాటరీతో వస్తోంది.

# రెండో టెస్టులో కుల్దీప్ యాదవ్ ను తీసుకునే ఛాన్స్



టీమ్ ఇండియా వర్సెస్ బంగ్లాదేశ్ మధ్య ప్రస్తుతం టెస్ట్ మ్యాచ్లో సిరీస్ జరుగుతున్న సంగతి తెలిసిందే. అయితే ఇందులో ఇప్పటికే మొదటి టెస్ట్ మ్యాచ్ విజయం సాధించిన టీమ్ ఇండియా జట్టు%% రెండో టెస్టుకు సిద్ధమవుతోంది. మరో మూడు రోజుల్లో ఈ టెస్ట్ మ్యాచ్ప్రారంభం కాబోతుంది.సెప్టెంబర్ 27వ తేదీ నుంచి టీమ్ ఇండియా వర్సెస్ బంగ్లాదేశ్ మధ్య రెండవ టెస్ట్ మ్యాచ్ ప్రారంభమవుతుంది. ఈ రెండవ టెస్ట్ మ్యాచ్ సెప్టెంబర్ 27 నుంచి.. కాన్పూర్ వేదికగా హాజరుకానుంది. వాస్తవంగా కాన్పూర్ పిచ్ .. స్పిన్ బౌలర్లకు అనుకూలిస్తుంది అన్న సంగతి తెలిసిందే. అయితే.. స్పిన్ బౌలింగును దృష్టిలో పెట్టుకొని రెండవ టెస్టు కోసం టీమిండియా రెడీ కాబోతోంది. ఇందులో భాగంగానే ఒక ఎక్స్ట్రా స్పిన్నర్ ను బరిలోకి దించేందుకు రోహిత్ శర్మ సిద్ధమైనట్లు సమాచారం. మూడవ స్పిన్నర్ ను తీసుకుంటే ఖచ్చితంగా కుల్దీప్ యాదవ్ తీసుకునే ఛాన్స్ ఉంది. ఈ మధ్యకాలంలో స్పిన్నర్ కుల్దీప్ యాదవ్ అద్భుతంగా బౌలింగ్ చేయగలుగుతున్నాడు.టెస్టుల్లో అయితే కచ్చితంగా అతడు రాణించగలుగుతాడు. అయితే కుల్దీప్ యాదవ్ జట్టులోకి రావాలంటే ఖచ్చితంగా ఒక ఫాస్ట్ బౌలర్ సైడ్ అయిపోవాలి. ఆకాష్ దీప్ ను పక్కకు జరిపి అతని స్థానంలో కుల్దీప్ యాదవ్ జట్టులకి వచ్చే ఛాన్స్ లు స్పష్టంగా కనిపిస్తున్నాయి. ఒకవేళ అదే జరిగితే బుమ్రా, మహమ్మద్ సిరాజ్ బరిలో ఉంటారు. స్పిన్ విభాగంలో అశ్విన్, జడేజా, కుల్దీప్ యాదవులు స్పిన్నర్లుగా రంగంలోకి దిగుతారు. ఇక బ్యాటింగ్ విభాగంలో ఎలాంటి మార్పులు లేకపోవచ్చు. కేవలం ఒకే ఒక మార్పుతో టీమిండియా బరిలోకి దిగుతుంది. ఇది ఇలా ఉండగా ఇప్పటికే మొదటి టెస్ట్ మ్యాచ్లో 280లో తేడాతో బంగ్లాదేశ్ నుంచి టీమిండియా. నెక్స్ట్ మ్యాచ్.. గెలిచినా లేదా డ్రా చేసుకున్న సిరీస్ కైవసం చేసుకునే ఛాన్స్ ఉంది. బంగ్లాదేశ్‌తో 2వ టెస్టుకు భారత ప్రాబబుల్ ఎలెవన్ : రోహిత్ శర్మ(సి), యశస్వి జైస్వాల్, శుభమన్ గిల్, విరాట్ కోహ్లి, కెఎల్ రాహుల్, రిషబ్ పంత్ (డబ్ల్యూ), రవీంద్ర జడేజా, రవిచంద్రన్ అశ్విన్, కుల్దీప్ యాదవ్/అక్సర్ పటేల్, బుమ్రా, మహ్మద్ సిరాజ్

# స్పోర్ట్స్

## విరాట్ కోహ్లీని అమ్మేస్తా..

### మైఖేల్ వాన్ ఆసక్తికర వ్యాఖ్యలు!




టీమిండియా గొప్ప ఆటగాళ్లలో ఎంఎస్ ధోనీ, విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మలకు ముందువరసలో స్థానం ఉంటుంది. ఈ ముగ్గురు సారథులు దేశంకు ఎన్నో ట్రోఫీలు, టైటిల్స్ అందించారు. భారత్ జట్టు తరఫున ఒకే జట్టులో ఆడిన వీరు.. ఐపీఎల్‌లో మాత్రం వేర్వేరు జట్లకు ఆడుతున్నారు. అయితే వీరు ఐపీఎల్‌లో ఒకే జట్టులో ఉంటే?, ముగ్గురిలో ఒక్కరినే ఆడాలించాలి అనే ప్రశ్న ఎవరికీ తట్టదు కూడా. కానీ ఇదే ప్రశ్న ఇంగ్లండ్ మాజీ కెప్టెన్ మైఖేల్ వాన్, ఆస్ట్రేలియా దిగ్గజ వికెట్ కీపర్ ఆడమ్ గిల్‌క్రిస్ట్‌కి ఓ పాడ్‌కాస్ట్‌లో ఎదురైంది. 'ఎంఎస్ ధోనీ, విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మల్లో ఒక్కరినే ఆడించాల్సిన పరిస్థితే వస్తే.. నేను మహీని ఎంచుకుంటా. ఇందులో ఎలాంటి సందేహం లేదు. ఎందుకంటే కెప్టెన్‌గా ధోనీ దేశానికి రెండు ప్రపంచకప్ అందించాడు. వేరే ఎవ్వరూ జట్టుని అంత గొప్పగా నడిపించలేరు. రోహిత్, కోహ్లీల్లో ఒకరిని వదులుకోవాల్సి వస్తే.. కోహ్లీని మరో ఫ్రాంచైజీకి అమ్మేస్తా. ఎందుకంటే విరాట్ ఇప్పటివరకు ఒక్క ఐపీఎల్ ట్రోఫీ గెలవలేదు. రోహిత్ ఆరు సార్లు ముంబైకి కప్‌ను అందించాడు. రోహిత్‌ని ధోనీకి సబ్‌స్టిట్యూట్‌గా పెట్టుకుంటా' అని మైఖేల్ వాన్ తెలిపాడు. 'ఐపీఎల్ ట్రోఫీ గెలవకపోయినప్పటికీ 2008 నుంచి ఇప్పటివరకూ ఒకే ఫ్రాంచైజీకి ఆడిన ఏకైక ఆటగాడు విరాట్ కోహ్లీ మాత్రమే. కప్ లేకున్నా.. విరాట్ ఖాతాలో చాలా రికార్డులు ఉన్నాయి. ఐపీఎల్‌లో ఇప్పటివరకు 251 మ్యాచ్‌లు ఆడి 8 వేలకు పైగా రన్స్ చేశాడు. స్టార్ బ్యాటర్ల జాబితాలో కోహ్లీ అగ్రస్థానంలో ఉంటాడు. అతడిని వేరే ఫ్రాంచైజీకి అమ్మితే కోట్లు వస్తాయి. నాకు మంచి వ్యాపారం కూడా అవుతుంది' అని మైఖేల్ వాన్ చెప్పుకొచ్చాడు. మరో కొన్ని రోజుల్లో ఐపీఎల్ 2025కి సంబంధించి వేలం జరగనుంది. రోహిత్ వేలంకు వెళ్లే అవకాశాలు ఉన్నాయి. విరాట్ బెంగళూరుకే ఆడనున్నాడు. ఇక ధోనీ ఆడుతాడో లేదో చూడాలి.

# గుజరాత్ గ్రేట్స్‌కు తప్పని ఓటమి!



లెజెండ్స్ లీగ్ క్రికెట్‌లో శిఖర్ ధావన్ సారథ్యం వహిస్తున్న గుజరాత్ గ్రేట్స్ టీమ్.. దినేశ్ కార్తీక్ నేతృత్వంలోని సథరన్ సూపర్ స్టార్స్‌పై ఓడిపోయింది. గబ్బర్ హాఫ్ సెంచరీతో గర్జించినా గుజరాత్ గ్రేట్స్‌కు ఓటమి తప్పలేదు. 37 బంతుల్లోనే అర్ధశతకం పూర్తి చేసుకున్న ధావన్.. 48 బంతుల్లో 108.33 స్ట్రైక్ రేట్‌తో 52 పరుగులు చేశాడు. టీమిండియా ఓపెనింగ్ బ్యాట్స్‌మెన్ అయిన గబ్బర్.. ఇటీవల అంతర్జాతీయ క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటించిన సంగతి తెలిసిందే. సోమవారం జరిగిన ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన సూపర్ స్టార్స్ నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 144 పరుగులు చేసింది. చతురంగ డిసిల్వ (53 నాటౌట్‌బీ 28 బంతుల్లో 6 ఫోర్లు, 2 సిక్సర్లు) అర్ధ సెంచరీ చేశాడు. మార్టిన్ గప్టిల్ (22), హామిల్టన్ మసకద్జ (20), దినేశ్ కార్తీక్ (18) పరుగులు చేశారు. గుజరాత్ గ్రేట్స్ బౌలర్లలో మనన్ శర్మ 6 వికెట్లు పడగొట్టాడు. లక్ష్య ఛేదనలో గుజరాత్ గ్రేట్స్ నిర్ణీత 20 ఓవర్లలో 9 వికెట్లు కోల్పోయి 118 పరుగులు మాత్రమే చేసి ఓడిపోయింది. శిఖర్ ధావన్ మినహా మిగతా వారెవరూ రాణించలేదు. గత మ్యాచ్‌లో సెంచరీ చేసిన మోర్నీ వాన్ విక్ (15) త్వరగా అవుట్ అవ్వడం దెబ్బకొట్టింది. లెండిల్ సిమన్స్ (7), మొహమ్మద్ కైఫ్ (5), అస్గర్ అఫ్ఘాన్ (3), మనన్ శర్మ (10) విఫలమయ్యారు. సథరన్ సూపర్ స్టార్స్ బౌలర్లలో పవన్ నేగి 3, అబ్దుర్ రజాక్ 2 వికెట్స్ తీశారు.

MOVIES TIME

బుధవారం 25, సెప్టెంబర్ 024

తరంగాలు
Tharangalu Daily News Paper

# ఫ్యాషన్ వీక్‌లో తళుక్కుమన్న ఆలియా, ఐశ్వర్యా





ఫ్రాన్స్ రాజధాని ప్యారిస్‌లో ఫ్యాషన్ వీక్ ఘనంగా సాగుతోంది. ప్రపంచ నలుమూలల నుండి వచ్చిన అందాల తారల సొగసుల సౌందర్యంతో లవ్ సిటీ మైమరచి కైపెక్కిపోయింది. భారత్ నుండి మాజీ మిస్ వరల్డ్ ఐశ్వర్య రాయ్‌తో పాటు బాలీవుడ్ తార అలియా భట్ తళుక్కుమనిపించారు. ఈ ఏడాది న్యూయార్క్‌లో నిర్వహించిన మెట్ గాలాలో తన ఔట్ ఫిట్‌తో ప్రపంచ దృష్టిని మొత్తం ఆకర్షించిన అలియా భట్ తొలిసారి ఫాషన్ వీక్‌లో అందరి దృష్టి ఆకర్షించింది. మెటాలిక్ డ్రెస్‌లో ఆమె ర్యాంప్‌పై సోలో గాను అగ్రతారలు కెండల్ జెన్నర్, జేన్ ఫోండా, కారా డెలివింగ్నే మరియు ఐశ్వర్య రాయ్‌లతో కలిసి రోజ్ షో చేశారు. మరో వైపు ఐశ్వర్య రాయ్ రెడ్ బబుల్ గౌనులో సూపర్ ఎలిగెంట్‌గా కనిపించారు. ఇలా ఈ ఇద్దరు తమదైన ఫాషన్ స్టేట్‌మెంట్ పాస్ చేశారు. కాగా, పెళ్లి తరువాత సినిమాలు తగ్గించిన ఐశ్వర్య చివరిగా పొన్నియన్ సెల్వన్ లో కనిపించారు. మరోవైపు అలియా భట్ ఈ వారంలో జిగ్ర మూవీతో రానుంది.




# ఆస్కార్ బరిలో లాపతా లేడీస్

## పుష్పరాణిగా నటించిన ప్రతిభా రత్న ఆనందం

మిర్‌ఖాన్ మాజీ భార్య కిరణ్‌రావు దర్శకత్వం వహించిన 'లాపతా లేడీస్' 2025 ఆస్కార్‌కు మన దేశం నుంచి అధికారికంగా ఎంపికైంది. దీనిపై ఆ సినిమాలో ప్రధాన పాత్ర పుష్పరాణిగా నటించిన ప్రతిభా రత్న ఆనందం వ్యక్తం చేశారు. ఇటీవల ఆంగ్ల మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆమె మాట్లాడుతూ ఫిల్మ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియాకు కృతజ్ఞతలు తెలిపారు. 'మా చిత్రం ఆస్కార్ బరిలో ఉండటం ఆనందంగా ఉంది. మాటలు రావడం లేదు. మేము ఈ చిత్రం ఆస్కార్‌కు మనదేశం నుంచి ఎంపికవ్వాలని ఎంతో కోరుకున్నాం. మా ఆశలు నిజమయ్యాయి. మా కష్టానికి ఫలితం దక్కింది. ఒక లక్ష్యాన్ని పెట్టుకొని పనిచేస్తూపోతే ఫలితాలు వాటంతట అవే వస్తాయి. ప్రస్తుతం నా విషయంలో ఇదే జరుగుతోంది. నేను ఊహించిన దాని కంటే రెట్టింపు ఆనందాన్ని పొందుతున్నా. కిరణ్‌రావు, ఆమిర్‌ఖాన్‌లను ఎప్పుడెప్పుడు కలుస్తానా' అని ఎ÷-జగ్రైటింగ్‌గా ఎదురుచూస్తున్నా' అని అన్నారు. ఈ చిత్రం ఆస్కార్‌కు ఎంపిక కావడం పట్ల దర్శకురాలు కిరణ్‌రావు ఆనందం వ్యక్తంచేశారు. 'అద్భుతమైన కథకు ప్రాణం పోసి తెరపైకి తీసుకు రావడానికి ఎంతో కృషి చేశాం. ఆ కష్టానికి దక్కిన ఫలితం ఇది. సరిహద్దులు దాటి.. మనుషులను చేరువ చేయడంలో సినిమా అనేది ఒక కీలక మాధ్యమంగా మారింది. ఇండియాలో ప్రేక్షకులు ఏ విధంగా ఈ చిత్రాన్ని ఆదరించారో ప్రపంచ స్థాయిలో అదే విధంగా అభిమానిస్తారని ఆశిస్తున్నా' అని తెలిపారు. ఫిల్మ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియాలో 12 మందితో కూడిన జ్యూరీ ఈ సినిమాను ఆస్కార్‌కు ఎంపిక చేసింది. దీనికి అస్సామ్ చెందిన దర్శకుడు జాహ్ను బారువా నేతృత్వం వహించారు. తాజాగా ఆయన ఈ చిత్రాన్ని ఎంపిక చేయడానికి గల కారణాన్ని ఆయన వివరించారు. 'జ్యూరీ అన్ని రంగాల్లో భారత దేశానికి ప్రాతినిధ్యం వహించే సరైన చిత్రాలను చూడాలి. ముఖ్యంగా లాపతా లేడీస్ భారతదేశ సామాజిక వ్యవస్థలు, నైతికతను చాటిచెప్పింది. భారతీయతను గొప్పగా చూపారు. అందుకే నామినేట్ అయిన 29 చిత్రాల్లో మేము దీన్ని ఎంపిక చేశాం. ఇది కేవలం ఒక్క రోజులో ఒకరు తీసుకున్న నిర్ణయం కాదు.. 8 రోజుల పాటు జ్యూరీ సభ్యులందరూ చర్చించుకొని 'లాపతా లేడీస్'ను ఎంపిక చేశాం' అని జాహ్ను బారువా అన్నారు.

# నార్త్ అమెరికాలో దేవర ప్రీసేల్స్ అదుర్స్

ఆర్ఆర్ఆర్ సినిమాతో వరల్డ్‌వైడ్‌గా స్టార్‌డమ్ సంపాదించుకున్న టాలీవుడ్ హీరోల్లో టాప్‌లో ఉంటాడు గ్లోబర్ స్టార్ జూనియర్ ఎన్టీఆర్ . ఈ స్టార్ యాక్టర్ కాంపౌండ్ నుంచి అభిమానులు ఎప్పుడెప్పుడొస్తుందా..? అని ఎదురుచూస్తున్న చిత్రం దేవర విడుదలకు సిద్దంగా ఉంది. పాన్ ఇండియా బ్యాక్ డ్రాప్‌లో కొరటాల శివ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రం దేవర రెండు పార్టులుగా రానుండగా..దేవర పార్టు 1 సెప్టెంబర్ 27న థియేటర్లలో ప్రపంచవ్యాప్తంగా తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం, హిందీ భాషల్లో గ్రాండ్‌గా విడుదల కాబోతుంది. విడుదలకు ముందే రికార్డులతో హోరెత్తిస్తున్నాడు ఎన్టీఆర్. తాజాగా ఓవర్సీస్‌లో అరుదైన రికార్డు నమోదు చేశాడు. నార్త్ అమెరికాలో దేవర ప్రీ సేల్స్‌లో 2 మిలియన్ డాలర్ల మార్క్‌ను దాటి రికార్డు సృష్టించింది. ప్రభాస్ తర్వాత వరుసగా రెండు సినిమాలతో ఈ ఫిగర్‌ను దాటిన తొలి భారతీయ నటుడిగా అదిరిపోయే ఫీట్‌ను సొంతం చేసుకున్నాడు తారక్. యూఎస్ఏలో దేవర ప్రీమియర్స్ సెప్టెంబర్ 26ను షురూ కానున్నాయి. రక్తంతో సముద్రమే ఎరుపెక్కిన కథ.. మా దేవర కథ.. అంటూ యాక్షన్ పార్టుతో సాగుతున్న ట్రైలర్ సినిమాపై అంచనాలు పెంచడమే కాదు సూపర్ హైప్ క్రియేట్ చేస్తోంది. ఈ చిత్రంలో బాలీవుడ్ స్టార్ యాక్టర్ సైఫ్ అలీఖాన్ విలన్‌గా నటిస్తుండగా.. ప్రకాశ్ రాజ్, మలయాళ యాక్టర్ ÷న్ టామ్ ఛాకో, శ్రీకాంత్, మురళీ శర్మ, హిమజ ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ చిత్రాన్ని ఎన్టీఆర్ ఆర్ట్స్, యువసుధ ఆర్ట్స్ బ్యానర్లపై సుధాకర్ మిక్కిలినేని, కొనరాజు హరికృష్ణ, కల్యాణ్ రామ్ సంయుక్తంగా తెరకెక్కిస్తున్నారు.




# వారి రూట్లోనే వెళ్తున్న మీనాక్షి చౌదరి



శ్రుతి, అనుపమ, తమన్నా, రష్మిక... వీరి రూట్లో ఇప్పుడు మీనాక్షి చౌదరి. ఇదీ వరుస.. సేమ్ సీజన్‌లోనో, సేమ్ డేట్‌లోనో, ఒకరోజూ, ఒక వారం ముందూ వెనుకలుగానో, మళ్లీ మళ్లీ ప్రేక్షకులను పలకరిస్తుంటే ఆ థ్రిల్ యమాగా ఉంటుంది. ఆ యమా ఫీలింగ్ ఎలా ఉంటుందో మాకు తెలుసంటున్నారు.. ఈ హీరోయిన్లందరూ!అసలే పండగ సీజన్... ఇద్దరు స్టార్ హీరోల సినిమాలతో ప్రేక్షకులను పలకరిస్తే ఆ మజా కేక అంటున్నారు శ్రుతి హాసన్. సంక్రాంతి సీజన్‌లో మెగాస్టార్ వాల్తేరు వీరయ్య, నందమూరి బాలకృష్ణ వీరసింహారెడ్డితో ప్రేక్షకులను పలకరించిన క్రెడిట్ ఉంది శ్రుతి హాసన్‌కి. సినిమాల హిట్లూ ఫ్లాపుల సంగతి పక్కన పెడితే ఈ ఫిబ్రవరిలో ఈగిల్, సైరెన్ సినిమాలతో ప్రేక్షకులను పలకరించారు అనుపమ. ఆ నెక్స్ట్ మంత్ వచ్చిన టిల్లు స్క్వేర్ ఆమె కెరీర్‌లో బ్లాక్ బస్టర్ సినిమాగా క్రెడిట్ అయింది.మొన్నటికి మొన్న నార్త్ లో తమన్నా కూడా డబుల్ దమాకా చూశారు. స్త్రీ2, వేద రెండు సినిమాలతోనూ మెప్పించారు మిల్కీ బ్యూటీ. ఈ రెండు సినిమాల తర్వాత నార్త్ లో తమన్నా క్రేజ్ అమాంతం పెరిగిందనడంలో ఏమాత్రం డౌట్స్ అక్కర్లేదు ఇయర్ ఎండింగ్‌లో నేనిచ్చే పార్టీకి మీరంతా రెడీయేనా అంటూ కొంటెగా కన్నుగీటుతున్నారు నేషనల్ క్రష్ రష్మిక మందన్న. డిసెంబర్ 6న ఆమెను సూసేకీ రెండు టిక్కెట్లు తీసుకోవాలి ప్రేక్షకులు. పుష్ప2లో శ్రీవల్లిగా, చావాలో మహారాణీగా మెప్పించడానికి రెడీ అవుతున్నారు ఈ బ్యూటీ.సంక్రాంతికి థియేటర్ల తలుపులు తడితే ఆ కిక్కే వేరప్పా అంటున్నారు మీనాక్షి చౌదరి. ఆల్రెడీ ఈ సంక్రాంతి గుంటూరు కారంతో మెప్పించారు ఈ బ్యూటీ. వచ్చే ఏడాది సంక్రాంతికి రిలీజ్ అయ్యే విశ్వంభరలో ఆమె కీ రోల్ చేస్తున్నారు. అలాగే వెంకీ - అనిల్ సినిమాలో మీనాక్షి చౌదరి హీరోయిన్‌గా నటిస్తున్నారు.

Printed,Published by,Owened by **GADDAM NAGARAJU &** Printed at ,arun publication ,HNO 51/1 indhiramma colony,phase 1,nizampet, Hyderabad **RNI. NO TELTEL/2022/83463 &** Published at .HNO 3-123shivanagar colony,Ellanda, Wardhannapet, warangal 506313.. telangana
**EDITOR : GADDAM NAGARAJU . CELL :9494923460 . Website : WWW.tharangalu.com Email : nagarajugaddam009@gmail.com**